RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 78 శనివారం 01 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## రావాల్సిన నిధులు వదులుకోం

### వరదలపై సీఎం రేవంత్ సమీక్ష

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరదలపై సీఎం రేవంత్ సమీక్ష
- ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకోమన్న రేవంత్ రెడ్డి
- వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం
- మొంథా తుపాను కారణంగా 12 జిల్లాల్లో తీవ్ర నష్టం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలన్న ముఖ్యమంత్రి
- ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్న సీఎం



మొంథా తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,

- మిగతా 2 లో

### మంత్రిగా అజారుద్దీన్
## ప్రమాణస్వీకారం



2 లో

- అల్లా పేరు మీద ప్రమాణం
- రాజ్‌భవన్‌లో అజారుద్దీన్ ప్రమాణం
- ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్
- హాజరైన రేవంత్ రెడ్డి, మంత్రులు
- ప్రమాణస్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి , ఇతర మంత్రులు, నేతలు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదు



పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ

రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి

ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై బోరబండ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. పార్టీ గుర్తుతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ

- మిగతా 2 లో

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం



ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం

పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై

సంతకం చేసిన ఇరుదేశాలు

రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది.ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ,

- మిగతా 2 లో

## హార్ట్ అటాక్ ను నివారించే మాత్రకు ఎఫ్‌డీఏ అనుమతి

- గుండెపోటు, స్ట్రోక్ నివారణకు 'రైబెల్సస్' మందుకు ఎఫ్‌డీఏ ఆమోదం
- నోటి ద్వారా తీసుకునే మొట్టమొదటి GLP-1 ఔషధంగా గుర్తింపు
- ఇప్పటికే టైప్-2 డయాబెటిస్ నియంత్రణకు ఈ మందు వినియోగం
- సూది అవసరం లేకుండా మాత్ర రూపంలో అందుబాటులోకి రానున్న చికిత్స
- బరువు తగ్గడంతో పాటు చెడు కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రిస్తుంది



వైద్య రంగంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. గుండెపోటు, స్ట్రోక్ వంటి తీవ్రమైన హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించేందుకు 'రైబెల్సస్' అనే మందుకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం తెలిపింది. నోటి ద్వారా తీసుకునే (ఓరల్) మొట్టమొదటి GLP-1 రిసెప్టర్ ఆగోనిస్ట్ ఔషధం కావడం దీని ప్రత్యేకత. ఇప్పటికే టైప్-2 డయాబెటిస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఈ మందును వాడుతున్నారు. ఇప్పుడు దీని ప్రయోజనాలను హృద్రోగులకు కూడా విస్తరించారు. సూది లేకుండా మాత్ర రూపంలో లభించే ఈ చికిత్స, గుండె జబ్బుల నివారణలో ఒక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

- మిగతా 2 లో

## రాయలసీమ వర్సిటీలో కత్తి పట్టి హల్ చల్ చేసిన విద్యార్థి




- రాయలసీమ యూనివర్సిటీలో కత్తితో బీటెక్ విద్యార్థి హల్‌చల్
- ఇద్దరు విద్యార్థుల మధ్య స్వల్ప ఘర్షణతో మొదలైన వివాదం
- తోటి విద్యార్థిని కత్తితో బెదిరించిన అజయ్ నాయక్
- రంగంలోకి దిగిన వర్సిటీ అధికారులు, పోలీసులు
- విద్యార్థి అజయ్ నాయక్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం

కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో తీవ్ర కలకలం రేగింది. ఓ బీటెక్ విద్యార్థి, తోటి విద్యార్థిపై కత్తితో దాడికి యత్నించి హల్‌చల్ సృష్టించాడు. వర్సిటీ అధికారులు సకాలంలో స్పందించి గొడవను నివారించగా, సమాచారం అందుకున్న పోలీసులు సదరు విద్యార్థిని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే,

- మిగతా 2 లో

### ఎన్టీఆర్ వైద్య సేవలు పునరుద్ధరణ
## చర్చలు సఫలం



ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం

నవంబర్ చివరి కల్లా పెండింగ్ బకాయిలు మొత్తం వన్ టైం సెటిల్మెంట్

మరో రూ. 250 కోట్లు చెల్లింపునకు హామీ

ఆందోళన విరమించిన ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు

రాష్ట్రంలో కొద్ది రోజులుగా నిలిచిన ఎన్టీఆర్ వైద్యసేవల


పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విజవంతం

రాష్ట్రంలో కొద్ది రోజులుగా నిలిచిన ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విజవంతమయ్యాయి. వైద్య సేవలను నిలిపిన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) ప్రతినిధులతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి.

- మిగతా 2 లో

## అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాలి

- సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం
- రాజధాని అమరావతిలో చేపట్టిన నిర్మాణాల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి




ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఆర్డీయే సమావేశం జరిగింది. రాజధానిలో చేపట్టిన నిర్మాణాల పురోగతిపై చంద్రబాబు సమీక్షించారు. కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనుల ప్రోగ్రెస్‌ను అడిగి తెలుసుకున్నారు. వేగంతో పాటు, నిర్మాణాల్లో నాణ్యత పక్కాగా ఉండాలని ఆదేశించారు. నిర్ధేశించుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాలని చంద్రబాబు సూచించారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు.రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనే దానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని

- మిగతా 2 లో

## తుపాను నష్టంపై ప్రధాని మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతా



2 లో

ముఖ్యమంత్రి చంద్రబాబు

మొంథా తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష

తుపాను నష్టంపై కేంద్రానికి తక్షణ నివేదికకు ఆదేశం

శాటిలైట్ చిత్రాలతో నీటమునిగిన పొలాల గుర్తింపు

యుద్ధప్రాతిపదికన పొలాల నుంచి నీటిని మళ్లించాలని సూచన

తుపాను విధుల్లో ఉత్తమ సేవలు అందించిన 100 మందికి సన్మానం

# సంపాదకీయం

## గాజాలో మళ్ళీ



గాజామీద ప్రళయభీకరంగా విరుచుకుపడాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమీన్ నెతన్యాహూ తన సైన్యాన్ని ఆదేశించడంతో, రాత్రివేళల్లో జరిగిన ఆ విచక్షణారహిత దాడుల్లో పసిపిల్లలతో సహా అనేకమంది మరణించారని వార్తలు వచ్చాయి. దక్షిణగాజాలో తమ బలగాలమీద హమాస్ కాల్పులు జరిపిందనీ, ప్రతీకారంగా ఈ వైమానిక దాడులకు ఆదేశాలు ఇచ్చామని నెతన్యాహూ చెప్పుకున్నారు. తాము కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడే ఉన్నామని, మాట తప్పిన నెతన్యాహూ మళ్ళీ మంటలు రేపుతున్నాడనీ, ఇదే వైఖరి కొనసాగితే మృతదేహాల అప్పగింత మరింత ఆలస్యం అవుతుందని హమాస్ హెచ్చరిస్తోంది. అది ఇంకా డజనుకుపైగా మృతదేహాలు ఇజ్రాయెల్‌కు అప్పగించాల్సి ఉన్నందున, వాటిని అడ్డుపెట్టుకొని ఇజ్రాయెల్ దూకుడుకు కళ్ళెం వేయగలనని అనుకుంటోంది. ఇజ్రాయెల్ మళ్ళీ భీకరయుద్ధానికి దిగడంతో ట్రంప్ కష్టపడి కుదర్చిన ఆ శాంతిఒప్పందం కూలిపోతుందేమోనని మిగతా ప్రపంచం తెగ బాధపడుతోంది. రెండేళ్ళపాటు బందీలను అడ్డుపెట్టుకొని పోరాడిన హమాస్‌కు, తాను రక్షణకవచంలాగా వాడుకున్నవారిని అప్పగించగానే ఇజ్రాయెల్ ఎంత నిర్దయగా విరుచుకుపడుతుందో తెలియదనుకోలేం. బందీల విడుదల, హమాస్ నిర్మూలన లక్ష్యంగా యుద్ధాన్ని ఆరంభించిన నెతన్యాహూ ఆ రెండిటినీ సాధించలేక కొట్టుమిట్టాడుతున్న స్థితిలో ట్రంప్ కుదర్చిన శాంతి ఒప్పందం అందుకు దారులు పరిచింది. బందీల అప్పగింత జరిగిపోయింది కనుక, ఆ రెండో లక్ష్యం సాధించుకోవడం నెతన్యాహూకు ఇక సులభమే. హమాస్ చేతిలో సజీవంగా ఉన్నవారంతా తన చేతుల్లోకి వచ్చీరాగానే, మృతదేహాల లెక్కల్లో తేడాపాడాలున్నాయంటూ నెతన్యాహూ అప్పట్లోనే విరుచుకుపడ్డారు. హమాస్ సోమవారం అప్పగించిన ఒక మృతదేహం విషయంలో ఆయనకు ఏకంగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం కనిపించింది. వెనువెంటనే మంత్రిపుంగవులతోనూ, భద్రతాధికారులతోనూ అంతరంగిక సమావేశాన్ని ఏర్పాటుచేసి, ప్రతీకారంగా ఒక్కరోజులో వందమంది పాలస్తీనియన్లను మృతదేహాలుగా మార్చేశారు. ఇజ్రాయెల్ సైనికుల మీద తాము ఏ దాడులూ చేయలేదన్న హమాస్ ప్రకటనను విశ్వసించడం ఆయనకు ఇష్టంలేకపోయింది. ఒప్పందానికి అనుగుణంగా డెబ్బైరెండుగంటల్లో బందీలను సవ్యంగా అప్పగించిన హమాస్, మృతదేహాలను కూడా ఇచ్చేస్తుందన్న టెన్షన్ నెతన్యాహూకు ఉన్నదేమో! ఒకపక్క హమాస్ స్థావరాలు, నాయకులు లక్ష్యంగా తాను భీకరదాడులు జరుపుతూంటే, మిగిలిన దేహాలు ఇవ్వడం హమాస్‌కు కష్టమనీ, అది తెగించనూవచ్చని నెతన్యాహూకు తెలియకపోదు. శాంతి ఒప్పందం అమల్లో ఉండగా, ఇజ్రాయెల్ ప్రధాని సైనికచర్యకు ఆదేశించడమంటే దానిని ఉల్లంఘించడమేనని అమెరికా అధ్యక్షుడికీ తెలుసు. అయినా, ఆయన మళ్ళీ ఇజ్రాయెల్ ప్రతీకారదాడులు సరైనవేనంటూ సమర్థించుకొచ్చారు, హమాస్‌ను తప్పుబట్టారు. ట్రంప్‌కు చెప్పకుండా నెతన్యాహూ ఇంత ధైర్యంగా దాడులు చేయరన్నది నిజం. ట్రంప్ బలవంతంగా కుదర్చిన ఆ శాంతి ఒప్పందంలో దాడులు తప్పుకానీ, ప్రతీకారదాడులు చేయవచ్చునని ఉన్నదేమో మరి. ఇజ్రాయెల్‌ను నియంత్రించనిపక్షంలో కాల్పుల విరమణ నిలవదు, మృతదేహాల అప్పగింత ముందుకు సాగదు. ఉద్రిక్తతలు పెరిగిపోతూ, శాంతి ఆశలు మళ్ళీ పతనమైపోవడం బందీల బంధువులకు తీరని వ్యథ. సుదీర్ఘనిరీక్షణ తరువాత ఇప్పుడే వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. అల్‌షిఫా ఆస్పత్రి పరిసరాల్లో వైమానిక దాడులు జరపడం, పసిపిల్లలను సైతం పొట్టనబెట్టుకోవడం క్షమించరాని నేరం. హమాస్‌ను విశ్వసించమని ఎవరూ అనడం లేదు. దేహాల అప్పగింతలో అది ఉద్దేశపూర్వకమైన జాప్యం చేస్తుండవచ్చు. హామీకి అనుగుణంగా వ్యవహారం నడవకపోవచ్చును. కానీ, ఆ సంస్థ లక్ష్యంగా సాగిన రెండేళ్ళ యుద్ధం లక్షమంది అమాయకుల ప్రాణాలు తీసిందే తప్ప ప్రకటిత లక్ష్యాలు సాధించలేకపోయింది. ఆహారసరఫరాలను అడ్డుకుంటూ, సాయాన్ని నిలిపివేస్తూ గాజావాసులమీద ఇజ్రాయెల్ ఇంకా ఎంతకాలం కక్షసాధించినా, ఊచకోతలు కోసినా హమాస్‌కు పోయేదేమీ లేదు. గాజాను వల్లకాడు చేయడం వినా, ఒక్కబందీని కూడా విడిపించుకోలేకపోయిన ఇజ్రాయెల్‌కు ఈ ఒప్పందం ఒక మంచి అవకాశం. రెడ్‌క్రాస్ వంటి సంస్థలు మధ్యలో ఉన్నందున అది సహనంతో, సంయమనంతో వ్యవహరించడం అవసరం. పాలస్తీనియన్లకు న్యాయం చేయని, ఇజ్రాయెల్ పక్షాన రాసిన ఈ ఒప్పందాన్ని నిలబెట్టడం ట్రంప్ చేతుల్లో ఉంది. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నదని అంటూనే ఇజ్రాయెల్, అమెరికా కలసి ఆడుతున్న ఈ నాటకాన్ని మిగతా ప్రపంచం కొనసాగనివ్వకూడదు.

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి** - పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదు

**మొదటిపేజీ తరువాయి** - ఫిర్యాదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో ఉన్న ఓటర్ స్లిప్పులను ప్రజలకు పంచుతున్నారని కాంగ్రెస్ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎన్నికల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నేరుగా రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి చేసిన ఫిర్యాదును స్వీకరించిన రిటర్నింగ్ అధికారి, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆర్వో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన బోరబండ పోలీసులు, మాగంటి సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## రాయలసీమ వర్సిటీలో కత్తి పట్టి హల్ చల్ చేసిన విద్యార్థి




**మొదటిపేజీ తరువాయి** - యూనివర్సిటీలో ఇంజినీరి ంగ్ మొదటి సంవత్సరం చదువుతున్న అజయ్ నాయక్, బాలాజీ నాయక్ అనే ఇద్దరు విద్యార్థుల మధ్య గురువారం రాత్రి ఓ చిన్న విషయంలో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన అజయ్ నాయక్, తన గది నుంచి కత్తి తీసుకువచ్చి బాలాజీ నాయక్ గది వద్దకు వెళ్లి అతడిని బెదిరించాడు. ఈ ఘటనతో అక్కడున్న తోటి విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న విశ్వవిద్యాలయ అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని అజయ్‌ను నిలువరించి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం, ఈ ఘటనపై శుక్రవారం ఉదయం కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన సీఐ వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణ అనంతరం నిందితుడు అజయ్ నాయక్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటన గురించి అజయ్ తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని వర్సిటీ యాజమాన్యం స్పష్టం చేసింది. అసలు ఇద్దరి మధ్య గొడవకు దారితీసిన కారణాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన నేపథ్యంలో క్యాంపస్‌లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసే యోచనలో అధికారులు ఉన్నారు.

# అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి కావాలి

**మొదటిపేజీ తరువాయి** - నిర్దేశించుకున్నామని ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సి ఒదేనని స్పష్టం చేశారు.

**ప్రతి 15 రోజులకోసారి సమీక్ష :** నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని సీఎం ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని, ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని వెల్లడించారు.

**అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీలుక్ :** రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో పరిశుభ్రత, గ్రీనరీ, సుందరీకరణకూ అంతే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలన్నారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీలుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతికి పెట్టుబడులే లక్ష్యంగా నవంబరు 3 నుంచి 6 వరకు దుబాయ్, అబుదాబిలో మంత్రి నారాయణ పర్యటించనున్నారు. పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని నారాయణ కోరనున్నారు. ఇప్పటికే దుబాయ్, అబుదాబిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులతో మంత్రి నారాయణ మళ్లీ సమావేశం కానున్నారు.




# ఎన్టీఆర్ వైద్య సేవలు పునరుద్ధరణ - చర్చలు సఫలం

**మొదటిపేజీ తరువాయి** - నిలిచిన ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవలు ఈ రోజు నుంచే తిరిగి ప్రారంభమయ్యాయి. బకాయిలు అన్నింటినీ చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తున్నట్లు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాల ప్రతినిధులు ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించి రూ.2,700 కోట్లు బకాయిలు చెల్లించాలని కోరుతూ అక్టోబర్ 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలను యాజమాన్యాలు నిలిపివేశాయి. ఈ డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు అసోషియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపిన ప్రభుత్వం రూ.250 కోట్లు చెల్లింపులు చేసింది. ఇవాళ వెలగపూడిలోని సచివాలయంలో ఆస్పత్రుల అసోషియేషన్ ప్రతినిధులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశమై సమగ్రంగా చర్చించారు. బకాయిలు మొత్తం వన్ టైం సెటిల్మెంట్: వెంటనే మరో రూ. 250 కోట్లు చెల్లింపునకు హామీ ఇచ్చిన మంత్రి నవంబర్ చివరి కల్లా పెండింగ్ బకాయిలు మొత్తం వన్ టైం సెటిల్మెంట్ చేస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇచ్చారు. ఈ క్రమంలో వెంటనే ఆందోళన విరమించి ప్రజలకు వైద్య సేవలన్నింటినీ పునరుద్దరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతోన్న యూనివర్సల్ హెల్త్ స్కీం విధి విధానాలపైనా చర్చించారు. ప్రైవేటు ఆస్పత్రుల అనుమానాలనూ మంత్రి సత్యకుమార్ నివృత్తి చేశారు. ఇన్సూరెన్స్?తో ప్రైవేటు ఆస్పత్రులకు ఎక్కడా అన్యాయం జరగదని, వారి సహకారంతోనే ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. చికిత్సలకు చెల్లించే మొత్తాలను పెంచే అంశంపైనా చర్చించారు. ప్రైవేటు ఆస్పత్రుల సహకారం, భాగస్వామ్యంతోనే ఇన్సూరెన్స్ విధానం అమలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం సమస్యలను ప్రభుత్వం పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు తక్షణం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆశా ప్రతినిధులు ప్రకటించారు.




# తుపాను నష్టంపై ప్రధాని మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతా

**మొదటిపేజీ తరువాయి** - మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో జరిగిన ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే ప్రాథమిక నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలని, తుది నివేదిక అందేలోపు తక్షణ సాయం కోరాలని సూచించారు. ఈ విషయమై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతానని ఆయన తెలిపారు. తుఫాన్ అనంతర సహాయక చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాల నుంచి యుద్ధప్రాతిపదికన నీటిని మళ్లించి రైతులను ఆదుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, శనివారం నాటికల్లా ఆ నీటిని పూర్తిగా మళ్లించే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. పంట దిగుబడి తగ్గిపోకుండా ఉండేందుకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బాపట్ల జిల్లాలోనే అత్యధికంగా 60 శాతం వ్యవసాయ క్షేత్రాలు నీట మునిగినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల జిల్లాలో ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని అధికారులు సీఎంకు హామీ ఇచ్చారు. మరోవైపు, కృష్ణా నదిలో వరద ఉధృతి ప్రస్తుతం తగ్గిందని అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది సిబ్బందిని గుర్తించి సన్మానించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.



# హార్ట్ అటాక్ ను నివారించే మాత్రకు ఎఫ్‌డీఏ అనుమతి

**మొదటిపేజీ తరువాయి** - **మందు ఎలా పనిచేస్తుంది?**

రైబెల్సస్... దీనిని ఓరల్ సెమాగ్లూటైడ్ అని కూడా పిలుస్తారు. ఇది మన శరీరంలో సహజంగా ఉండే GLP-1 అనే హార్మోన్‌ను అనుకరించి పనిచేస్తుంది. ఈ హార్మోన్ రక్తంలో చక్కెర స్థాయిలను, ఆకలిని అదుపులో ఉంచుతుంది. దీనితో పాటు, గుండెపోటుకు ప్రధాన కారణాలైన రక్తనాళాల వాపు (ఆర్టీరియల్ ఇన్ఫ్లమేషన్), ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది. తద్వారా రక్తనాళాల్లో కొవ్వు ఫలకాలు (అథెరోస్క్లెరోసిస్) పేరుకుపోకుండా నివారిస్తూ గుండెకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తుంది. అంతేకాకుండా, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడం, చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడం వంటి అదనపు ప్రయోజనాలను అందిస్తుంది.

**మాత్ర, ఇంజెక్షన్ మధ్య తేడాలు**

ఈ ఔషధం సూది ద్వారా ఇచ్చే (ఇంజెక్టబుల్) 'ఓజెంపిక్' రూపంలోనూ అందుబాటులో ఉంది. రెండింటిలోనూ ఒకే క్రియాశీల పదార్థం ఉన్నప్పటికీ, పనిచేసే విధానంలో కొద్దిపాటి తేడాలున్నాయి. ఇంజెక్షన్ నేరుగా రక్తంలోకి వెళ్లడం వల్ల తక్కువ మోతాదు సరిపోతుంది. కానీ, మాత్ర రూపంలో తీసుకున్నప్పుడు... ఆ మాత్రలోని కొంతభాగం జీర్ణవ్యవస్థలో విచ్ఛిన్నమవుతుంది. అందుకే, అదే ప్రభావం కోసం ఎక్కువ మోతాదు అవసరం. ఈ కారణంగా, మందు వాడటం మొదలుపెట్టినప్పుడు వికారం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు కొందరిలో కనిపించవచ్చు. ఈ మాత్రను ఉదయాన్నే ఖాళీ కడుపుతో కేవలం నీటితో మాత్రమే వేసుకోవాలి. ఆ తర్వాత కనీసం 30 నిమిషాల వరకు ఎలాంటి ఆహారం గానీ, ఇతర మందులు గానీ తీసుకోకూడదని వైద్యులు సూచిస్తున్నారు.

**ప్రయోజనాలు, దుష్ప్రభావాలు**

ఈ మందు రక్తంలో చక్కెరను నియంత్రించడం, బరువు తగ్గడానికి సహాయపడటంతో పాటు రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్లినికల్ ట్రయల్స్‌లో ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి మేజర్ కార్డియోవాస్కులర్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించినట్లు తేలింది. సాధారణంగా వికారం, డయేరియా, మలబద్ధకం, కడుపు నొప్పి వంటివి ప్రారంభంలో కనిపించవచ్చు. శరీరం మందుకు అలవాటు పడిన తర్వాత ఇవి క్రమంగా తగ్గిపోతాయి. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులు పెరుగుతున్న తరుణంలో, రైబెల్సస్‌కు ఆమోదం లభించడం ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.



# ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకోం

**మొదటిపేజీ తరువాయి** - ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలని అన్నారు. అన్ని నివేదికలు సమీకరించిన కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందని తెలిపారు. నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నిర్ణీత విధానంలో నివేదిం చాలన్నారు. ఎప్పటికప్పుడు ఈ విషయాలపై మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకుని నివేదించాలని ఆదేశించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు. ప్రభుత్వ విధానం మారిందని అధికారులు గుర్తించాలన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి రూపాయి రాబట్టుకుంటుందని, ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదలబోమని స్పష్టం చేశారు. తాత్కాలిక చర్యలపైనే కాకుండా శాశ్వత చర్యలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. వరంగల్‌లో ఉన్న చెరువుల పరిధిలో ఆక్రమణలు ఉన్నాయా అని పరిశీలించాలని, శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో శాశ్వత చర్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు.

**వరదల్లో చనిపోయిన వారి వివరాలు సేకరించండి :** వరదల్లో చనిపోయిన వారి వివరాలు సేకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలన్నారు. పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఇసుకమేటలు వేసిన ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పరిహారం చెల్లించాలన్నారు. ఇళ్లు మునిగిన వారికి రూ.15 వేల చొప్పున పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు.

**ఏం కావాలో కూడా ఆలోచించాలి :** గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద పరిగణించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. వరంగల్‌లో మున్సిపల్, నీటిపారుదల శాఖ సమన్వయం చేసుకోవాలన్నారు. వరంగల్‌లో డ్రైనేజ్, రోడ్లు, అభివృద్ధి విషయం ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ స్మార్ట్‌సిటీ నిధులను కొంతమేర ఖర్చు చేసి వదిలేశారన్నారు. స్మార్ట్‌సిటీ కింద మిగిలిన పనులపై నివేదిక రూపొందించాలని అన్నారు. ప్రత్యేకంగా బడ్జెట్ ఇచ్చి వరంగల్ మీద దృష్టి పెడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏం కావాలో కూడా ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. "ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదలబోము. తాత్కాలిక చర్యలపై కాకుండా శాశ్వత చర్యలపై అధికారులు దృష్టి సారించాలి. వరదల్లో చనిపోయిన వారి వివరాలు సేకరించాలి. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు, ఇళ్లు మునిగిన వారికి రూ.15 వేలు చొప్పున పరిహారం చెల్లించాలి. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద పరిగణించాలి.



# మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్

**మొదటిపేజీ తరువాయి** - భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అల్లా పేరు మీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, నేతలు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లోనే ముగియడం గమనార్హం. మరోవైపు, అజారుద్దీన్ కు ఏ శాఖ కేటాయిస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 01-11 - 2025

# రేపటి విధ్వంసాలు

విభేదాల విపరీత గాలి
వానలకుజి
విడాకులతో పాటు రాలిపోయి
పగుళ్లు పడ్డ పవిత్ర బంధపు రోడ్డులో
పంతాలకు నలిగిన పసి మొగ్గలేమో


తప్పుడు మరకల జీవితాలను
తప్పించుకుని కప్పేయడానికి
కని కాల్వల పక్కన విసిరేస్తే
ఆ మరకల గుట్టును
మురికి గుడ్డలుగ తొడిగిన
చిరునామాలెరుగనిజి
చిరునవ్వులేమోజి

ప్రభుత్వ సంస్థల నిర్లక్ష్యపు
నిద్రతోజి
ప్రకృతి కోపాలకు శిక్షలు పడిన
శరణార్థ సంసారపు శోకాలేమో

కూలీ చాలని కాళీ కడుపులు
కడుపు నిండాక నువ్వు కైపుగా విసిరే
సగం తిండికై సాగనంపాయేమో

అమ్మ ఒడి నుండి అపహరించిన
ధన దాహపు దొంగల ముఠాల
యాచక దందాలను నడిపే
ఎడబాటుతో నిండిన సంపదలేమో

సమసమాజం నిర్లక్ష్యపరిచి
రక్తం మరిగిన నేటి వీధి బాలలే
ఈ దేశ విధ్వంసపు రాతను రాసే
రేపటి చీకటి పౌరులేమో.



నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.
8639442397.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్





**అక్టోబర్ 31 (తెలంగాణ సేన) :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని నూర్ మసీద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,మైనారిటీ వ్యవహారాల సలహాదారు షబ్బీర్ అలీ,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.

## వార్డుల్లో వీధి దీపాల ఏర్పాటు



**ముధోల్:అక్టోబర్ 31:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వీధి దీపాల ఏర్పాటును పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ పరిశీలించారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వార్డుల వారీగా యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలను అమర్చడం జరుగుతున్నదని తెలియచేసారు ప్రజలు సైతం తమవంతుగా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించిన మిడ్జిల్ ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ లో భాగంగా 2కె రన్ ఈ కార్యక్రమం లో విద్యార్థులు, యువత, ప్రజలు,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మిడ్జిల్ మండల ఎమ్మార్వో కార్యాలయం నుండి బోయిన్పల్లి వరకు రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2%ె% రన్ నిర్వహించడం జరిగింది అని మిడ్జిల్ ఎస్ ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శివ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:** మిడ్జిల్ మండలంలో ఇందిరా వర్ధంతిగాంధీ వర్ధంతి ఘనంగా వర్ధంతి నిర్వహించారు ఇందిరాగాంధీ పటంకు పూలమాలలు వేసి నివాళి వేసి నివాళి వేసిఅర్పించారు బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి గారు గారు నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసిలు మరియు మాజీ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ గౌస్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య మాజీ వార్డ్ సభ్యులు షేక్ ఉస్మాన్ పర్వతాలు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహీర్ మల్లికార్జున్ రెడ్డి బాలస్వామి అశోక్ ఆదామ్ చంద్రమౌళి వెంకటయ్య రాములు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ నష్టాన్ని అంచనా వేస్తున్నాం -ప్రణవ్







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31:** హుజురాబాద్ మండల పరిధిలో జూపాక గ్రామంలో ఇటీవల మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లను,పంట పొలాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.పరిస్థితిని అంచనా వేస్తున్నామని,ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా నివేదికను అందజేశామని,రైతులెవరూ అధైర్యపడవద్దని,రైతు ప్రభుత్వంగా అన్నదాతలను ఆదుకుంటామని తెలిపారు.శుక్రవారం రోజున హుజూరాబాద్ మండల పరిధిలోని జూపాక–హుజూరాబాద్ రోడ్ ను ఆయన పరిశీలించారు.దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చెపిస్తామని,ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వివరాలను అందజేసి ఆదుకుంటామని తెలిపారు.కాగా పలువురు రైతులతో ఆయన మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సకాలంలో తీసుకునేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని,ప్రభుత్వం రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించండి

### ఓటర్లను అభ్యర్థించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్టోబర్ 31(తెలంగాణ సేన) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు బంజారా నగర్లో ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం మన కాంగ్రెస్ పార్టీ అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం. జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించండి. ఈ సందర్భంగా వెంకటస్వామి, రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విద్యావంతుడు యువకుడు సమస్య ఉంటే నేనున్నానని చెప్పే వ్యక్తి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగిందని వారన్నారు... కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి ఒక్క నిరుపేదకుడికి అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అందులో భాగంగా 200 యూనిట్లకే ఉచితంగా కరెంటును అందించడం జరుగుతుందని వారన్నారు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని వారు అన్నారు.

ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పది లక్షలకు పెంచుకోవడం జరిగిందని ఎవరికి ఆపద వచ్చినా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని వారు అన్నారు. ఎక్కడ ఏ రాష్ట్రంలో ఈయని పథకాలు ఈరోజు మన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని ధనికుడే సన్న బియ్యం తినాలా పేదలు సన్నబిన తిన్నదా అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి ఆలోచనతో ధనిక పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సన్నబియ్యం తినాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అందరికీ సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని వారు గుర్తు చేశారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారం నుండి ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని వారన్నారు. ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితి ఆనాడైతే ఏ ఒక్కరి పేరు రేషన్ కార్డులో ఎక్కించలేని పరిస్థితి ఆనాడైతే... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం రాగానే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడం జరిగిందని ప్రతి ఒక్కరి పేరు రేషన్ కార్డులో చేర్చుకునే అవకాశాన్ని కల్పించినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోని సాధ్యమైందని గుర్తు చేశారు.అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించడం జరిగిందని వారన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్కరి కూడా డబుల్ బెడ్ రూమ్ అందించలేదు పరిస్థితి ఆనాడైతే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని న్యాయం చేస్తారని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టని కట్టడం జరిగింది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం జరిగింది వారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతుంది కాబట్టి రేవంత్ రెడ్డికి అండగా ఈ ఒక్క ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, బిసి సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబాటి చంద్రశేఖర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# టాక్లిలో అంగన్వాడీల గాజుల సందడి



**తెలంగాణ సేన అక్టోబర్ 31 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా బాసర మండలం టాక్లి గ్రామంలో శుక్రవారం బాసర సెక్టర్ కు చెందిన అంగన్వాడీ టీచర్లుకు ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సరోజిని ఆధ్వర్యంలో ప్రాజెక్టు సమావేశం నిర్వహించగా అనంతరం, సామూహికంగా, అంగన్వాడి టీచర్లు ఆనంద ఉత్సవంతో అందరూ కల్సి మెల్సి పండుగను జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో వినూత్నంగా ఈ సంవత్సరం వదిన మరదలు ఒకరినొకరు చేతులకు మెహేంది పెట్టుకొని గాజులు వేసుకోవడం, సహజమే అయితే, నూతనంగా గాజుల పండుగ జరుపుకోవడంతో బాసర మండల పరిధిలోని టాక్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు అందరూ సామూహికంగా కలిసి నూతన వస్త్రాలు ధరించి అంతకుముందు ఒకరినొకరు మెహేంది, వేసుకొని అనంతరం నూతన గాజులు పెట్టుకొని డీజే సౌండ్ మధ్య ఆటపాటలతో నృత్యాలు చేశారు. దీనితో అంగన్వాడి టీచర్లు అందరూ కలిసి సందడిగా గాజుల పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అంగన్వాడీ టీచర్లు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాంతంలో అక్కడక్కడ ప్రదేశాలను బట్టి ఇలాంటి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని మేము కూడా ఈ పండుగను జరుపుకోవడంలో చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పండుగ యొక్క ఉద్దేశం, అది మగవాళ్లకు కుటుంబ సభ్యులకు అందరూ... సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అదేవిధంగా చిన్న పాపలతో పాటు ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండలని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సరోజని, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రోజా,బాసర మండల టీచర్స్ యూనియన్ అధ్యక్షులు, రజియా బేగం, ద్రౌపతి, డి, ప్రేమల, యు. ప్రేమల, పోసాని, సరిత, సకిన, శాహీన్, లక్ష్మి, శోభ, అరుణ, సుమలత, భారత్ భాయి, విజ్జు తాయి, సంగు బాయి, శోభ, రత్నమాల,లలిత, ఈశ్వారి, నాగబాయి, శామల,కుస్మా, సుమన్, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం విజయవంతం

### సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ

### రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం

### రన్ ఫర్ యూనిటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,యువత,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది





**వేములవాడ, అక్టోబర్ 31 (తెలంగాణ సేన) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు నుండి జయవరం వరకు నిర్వహించిన “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంలో విద్యార్థులు, యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి ఎ ఎస్పి శేషాద్రిని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని ఎ ఎస్పీ పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది యువత, విద్యార్థులు,క్రీడాకారులు, పాల్గొన్నారు.

# భైంసా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా దృక్పథం ప్రశంసనీయం

### అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్



**భైంసా:అక్టోబర్ 31:తెలంగాణ సేన న్యూస్ :** గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా జాతీయ సేవా పథకము వాటోలి గ్రామంలో స్పెషల్ క్యాంప్ ముగింపు సమావేశం భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజ్ టు విలేజ్ అని ఎన్ఎస్ఎస్ లో భాగంగా గ్రామాల్లోకి వచ్చి వివిధ కార్యక్రమాలు చేయడం స్వచ్ఛభారత్ మొక్కలు నాటడం సామాజిక సర్వే చేస్తూ గ్రామస్తులను ప్లాస్టిక్ నివారణతో పాటు సామాజిక అంశాలపైన అవగాహన కల్పించడం అభినందనీయమని అంటూ అలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు గ్రామస్తులతో మమేకమైన తీరు వారు ఎదుర్కొన్న పరిస్థితులు విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకుంటూ విద్యార్థులు కొత్తగా నేర్చుకున్న అంశాలు మర్చిపోకూడదని తాను కూడా ఒకప్పుడు ఎన్సీసి విద్యార్థినినని ఇందులో చేరిన ప్రతి విద్యార్థి చక్కని విద్యతోపాటు క్రమశిక్షణను కలిగి ఉంటారని ఆ విధంగా ప్రతి విద్యార్థి సామాజిక సాంఘిక అవగాహనతో పాటు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మరో అతిథి భైంసా పట్టణ సిఐ ఎన్ గోపీనాథ్ కూడా విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల స్పెషల్ క్యాంపులో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఈ కార్యక్రమాల పట్ల మేము చేసిన సర్వే గాని విద్యార్థులు చేసిన సర్వే ద్వారా గ్రామస్తులు ఎంతో సంతోషంగా కరంగా విద్యార్థులను అభినందించారని ఈ క్యాంపుకు గ్రామ మాజీ సర్పంచ్ సచిన్, వైద్యనాథ్ నాగేష్ లాంటి వారి తోడ్పాటును మర్చిపోలేమని అన్నారు. విద్యార్థులు ఈ ఏడు రోజుల క్యాంపులో సేవా దృక్పథంతో పనిచేయడమే కాదు గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటి గ్రామంలో ఉన్న వివిధ అంశాల పైన అవగాహనను పెంచుకున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆరె .రాజు డా ఓం ప్రకాష్ లో మాట్లాడుతూ ఈ క్యాంపులో గ్రామస్తుల తోడ్పాటు గాని విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని ఈ ఏడు రోజుల క్యాంపులో వారు చేసిన వివిధ సేవా కార్యక్రమాలు మొక్కలు నాటడం ఉచిత మెగా మెడికల్ క్యాంపు గ్రామస్తులకు ఎంతో సహాయపడ్డాయని కోరుకుంటూ వీటికి సహాయపడిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సిపిడీసి ప్రెసిడెంట్ డాక్టర్ నాగేష్ కార్యదర్శి మనోజ్ సభ్యులు బాజీరావు మోసిన్లు విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజ్ మనీ తో పాటు వారిని అభినందిస్తూ ఇటువంటి సేవా దృక్పథం వీడనాడకూడదని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాన్ని సంపాదించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అప్పుడే జన్మ సార్థకత అవుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్ డా పవన్ కుమార్ డా భీమ్రావు పి జి రెడ్డి యు రవికుమార్ డా శంకర్ గుంత సుధాకర్ డా కల్పన డా నహె దా గలు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు ఏడు రోజుల క్యాంపులో ఉత్తమంగా సేవలు అందించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయ సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వారిని అభినందిస్తూ వివిధ బహుమతులను అందించారు.

# ఫ“రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

### సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ

### పాల్గొన్న విద్యార్థులు, యువత, ప్రజలు,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది





**వేములవాడ, అక్టోబర్ 31 (తెలంగాణ సేన) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమంలో భాగంగా 2%ె% రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతకు నిదర్శనం 2కె రన్

– జెండా ఊపి 2కె రన్ ను ప్రారంభించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల





**నిర్మల్ :అక్టోబర్ 31:తెలంగాణ సేన న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే "ఏక్తా దివస్" (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2%ఎ% రన్ ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 2%ఎ% రన్ ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2కే రన్ నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యత, ఐక్యత, సోదరభావం పట్ల ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు, త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కృషి వల్లనే భారతదేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని సూచించారు. ఏక్తా దివస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, పరస్పర గౌరవభావం పెంపొందించడం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఎస్పీ, ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది, పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని ఘన సన్మానం



**తెలంగాణ సేన అక్టోబర్ 31 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ అడ్మిషన్ సీటును సాధించిన బాసర మండలం బిదిరెల్లి గ్రామానికి చెందిన చంద్రకాంత్ పటేల్ కుమార్తె అంకిత విద్యార్థిని ని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆమెను ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కోర్వ.శ్యామ్, మహేష్ పటేల్, సందేశ్ మాట్లాడుతూ.. గ్రామంలోనే మొట్టమొదటి ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినిగా అభినందించారు. సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నీట్ లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ముందుగా వారి తల్లిదండ్రులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో బిదిరెల్లి గ్రామం నుండి విద్యార్థిని విద్యార్థులు మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఆకాంక్షించారు. పిల్లలు అద్భుత విజయాలను సాధించినప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారని తెలిపారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**ముధోల్:31అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీ చౌక్ వద్దా సర్దార్ వల్లభాయ్ 150 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతదేశంలో హోం మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలను అందించారని అన్నారు. జన్మదిన సందర్భంగా ఏక్ దివాస్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నిజం పరిపాలన తనదైన ముద్ర లో దేశానికి తెచ్చిన సేవలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేష్,గడ్డం సుభాష్, మైత్రి సాయినాథ్,లవన్,జంబుల సాయిప్రసాద్ తో పాటు తదితరులున్నారు

## తెలంగాణ సామాజిక రచయితల సంఘము జిల్లా కన్వీనర్ గా వెంకగారి భూమయ్య నియామకం



**నిర్మల్ :అక్టోబర్ 31:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లాకి చెందిన జర్నలిస్ట్ వ్యాసకర్త రచయిత వెంకగారి భూమయ్య ను తెలంగాణ సామాజిక రచయిత ల సంగం జిల్లా కన్వీనర్గ నియమించిన్నట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ప్రేమ్ లాల్ తెలిపారు హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు సామాజిక సమస్యలు మీద రచనలు చేస్తూ పలు పత్రిక లకు వ్యాసలు రాయడం లో వారు దిట్ట అన్నారు సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి మార్గ దర్శకులు రచయిత లు అని ఒక్క సిరా చుక్క లక్ష మెధల్ల కలయిక ఆని అన్నారు సామాజిక అంశాల మీద రచయిత లు రచనలు చేయాలని అన్నారు తనను జిల్లా కన్వీనర్ గా నియా మకం చేసిన సతీష్ రేడ్డి ప్రేమ్ లాల్ కీ కృతజ్ఞతలు తెలిపారు.

## ముధోల్ లో ఘనంగా రాష్ట్రీయ ఏక్త దివాస్



**ముధోల్:31అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా 2కే రన్ ను నిర్వహించారు. ముధోల్ పోలీస్ స్టేషన్ నుండి కంటి ఆసుపత్రి వరకు యువకులు, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ..నిజాం రజాకార్లను తరిమికొట్టి స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యత చేసిన భారత దేశ తొలి హోం మంత్రి మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. 2కే రన్ లో యువత పాల్గొన్న ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్ తోపాటు నాయకులు తదితరు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2కే రాన్



**తెలంగాణ సేన అక్టోబర్ 31 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా:- బాసర మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా. ఎస్పి డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు బాసరలో ఏక్తా దివస్ కార్యక్రమం 2%ఎ% రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాసర పోలీస్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాసర ఎస్సై శ్రీనివాస్, స్థానిక పోలీసులు ప్రజా ప్రతినిధులు.విద్యార్థులు. హోంగార్డ్. పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అన్ని వర్గాలు ఒక్కతాటిపైకి రావడమే జాతీయ సమైక్యతకు భరతజాతికి నిండు గౌరవమని ప్రజలందరూ సామరస్యంగా సద్భావంగా శాంతి సామరస్యాలతో మెలగాలన్నదే పోలీసుల ఏక్తా దివస్ ముఖ్య ఉద్దేశమని ఎస్సై శ్రీనివాస్ అన్నారు.

# పంట నష్టపరిహారం ప్రతి ఎకరాకు ,ప్రతి రైతుకు అందివ్వకపోతే రైతులతో మరో ఉద్యమం తప్పదు..



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :**వర్షాలతో తడిసిన పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి. బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత & మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పంట నష్టపరిహారం అంచన వేయడానికి హెలికాప్టర్లో తిరుగుతున్న ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించండి వరంగల్ మరియు నర్సంపేట రైతులు సర్వస్వం కోలిపోయి తీవ్రమైన మానసిక వేదనలో ఉన్నారు. రాష్ట్ర రైతాంగ సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సహాయ చర్యలు చేపట్టకుండా వారిని నట్టేట ముంచే పరిస్థితిని సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు వర్షం కారణంగా మార్కెట్లలో నీళ్లపాలై, మొలకెత్తుతున్న దుస్థితి నెలకొన్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, పూర్తిగా ఎండిన ధాన్యం వర్షానికి తడిసి నాశనమవుతున్నదని వ్యాఖ్యానించారు. మొక్కజొన్న కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఏ ఒక్కచోటా కొనుగోలు జరగలేదని తెలిపారు. తేమ శాతం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, తడిసిన మొక్కజొన్న, పత్తి, వరి ధాన్యాలను ప్రభుత్వం వెంటనే ప్రతి క్వింటాకు సరైన ధరతో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లి గాలి మాటలు గాలి తిరుగుడు ముఖ్యమంత్రి రైతులకు పంట నష్టం పరిహారాన్ని అందించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.. రైతులను ఓదార్చడానికి పంట నష్ట పరిహారాన్నీ పరిశీలించడానికి నడిచి చూసే ఓపిక ,సమయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేదా..జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార హడావుడిలో రైతులకు సమయాన్ని వెచ్చించలేకపోతున్నారా.. రైతులు పండించిన పంట సర్వం కోలిపోయి తీవ్ర మానసిక వేదనలో ,బాధతో ఉంటే ముఖ్యమంత్రి మరియు మంత్రులు తూతూ మంత్రంగా పర్యటనలు చేస్తూ రైతుల పైన తమకు ఉన్న కపట ప్రేమను చాటుకుంటున్నారు..

## బాసర గోదావరిలో భక్తులు ప్రత్యేక పూజలు





**తెలంగాణ సేన అక్టోబర్ 31 ( బాసర ప్రతినిధి ) నిర్మల్ జిల్లా :-** బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం గోదావరి నదిలో భక్తులు కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం మంచి శుభదినం కావున గోదావరి నదిలో భక్తులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి నదిలో కార్తీక దీపాలను నదిలో వదిలారు అనంతరం గోదావరి తల్లికి నైవేద్యలు పసుపు కుంకుమ వాయనాలు సమర్పించారు. వివిధ రాష్ట్రాల నుండి మహారాష్ట్ర . తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్. నుండి భక్తులు తరలివచ్చి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకొనడానికి క్యూ కట్టారు . అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని భక్తులు తెలియజేశారు . తల్లిదండ్రులు తమ చిన్నారులని అక్షరాభ్యాసం చేపించారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారి ఈవో అంజనీ దేవి. పోలీస్ సిబ్బంది ఎస్సై బి శ్రీనివాస్. ఆలయ అధికారులు. పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సముద్రాల శ్రీనివాస్ లతాదేవి దంపతుల కుమారుడు విజయ్ కుమార్ కోడలు అనుప్రియ వివాహ విందు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వివాహ విందు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేసి శు భాశీస్సులు తెలిపారు ఈ కార్యక్రమంలో సముద్రాల సుధారాణి,సత్యనారాయణ, వనజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియుసి 106 సంవత్సరపు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుంపేల్లి మునీశ్వర్

8 గంటల పని విధానం శాశ్వతం చేయాలి.

రైతు అన్నం పండించాలి హమాలి కార్మికుడు అన్నం మోయాలి.

కార్మికుడి ప్రతిరూపం ఏఐటీయూసీ

కార్మికుడికి తోడు నీడ ఏఐటియుసి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** స్థానిక నర్సంపేట పట్టణంలో 31అక్టోబర్ 2025 శుక్రవారం రోజున సివిల్ సప్లై గోదాము ప్రాంగణం యందు నర్సంపేట అధ్యక్షులు బక్కెర కిషోర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలో టెంకాయలు మిఠాయిలు సమర్పించి ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్,వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్యలు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఒక సముద్రం లాంటిది భారతదేశానికి స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ దోపిడీ ప్రభుత్వం చేతిలో నలిగిపోతున్న భారతదేశంలో ఎలాంటి సంఘాలు పుట్టక ముందు ఏఐటియుసి 1920 అక్టోబర్ 31వ రోజున బొంబాయి మహా నగరంలో బాలగంగాధర్ తిలక్, లాలా రఘుపతిరాయ్ జవహర్లాల్ నెహ్రూ మరో ఎందరో మేధస్సుల ఎర్రటి రక్తం ఏరులై పారుతున్నా బ్రిటిష్ ల గుండెలు చీల్చి ఎర్ర జెండాలతో ప్రతి పోరాటంలో ముందు వరుసలో ఉంటూ %ూ×ఖజ% పెద్ద వృక్షం నీడగా సంఘన్ని స్థాపించడం జరిగింది. ఎర్రజెండా కార్మికులకు రక్షణ తోడుగా హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం ఏకైక సంఘం ఏఐటియుసి అని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టర్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హమాలీ కార్మికులకు ప్రమాదము జరిగినప్పుడు పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ ఇవ్వాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కార్మికుడు ఉద్యోగ విరమణ 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచాలి అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనములను వెంటనే చెల్లించాలి ఆర్టిసి కార్మికుల కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలి ఆటో కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని నెలకు 12 వేల రూపాయలు చెల్లించాలని బోనస్ రూపాయలు కల్పించాలి కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని లేనిచే ప్రతి కార్మికుడు ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధంగా ఉండాలి అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ వారువరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య బక్కెర కిషోర్ తుప్పతి రమేష్ కావటి మల్లయ్య మిట్టపల్లి మహేందర్ ముద్రబోయిన మహేందర్ రాయరాకుల సతీష్ తుప్పత్రి కుమారస్వామి గండమల్ల యాకస్వామి చిలువేరు బాబు రాయశెట్టి రాజు ఎల్ల బోయిన శ్రీను మిట్టపల్లి వెంకటేష్ మిట్టపల్లి నరేష్ మిట్టపల్లి మధుకర్ దేవులపల్లి అనిల్ తుప్పత్రి వీరస్వామి బయట ఐలయ్య దేవులపల్లి ప్రభాకర్ మానగాని శివ కుమార్ ఎర్రబెల్లి రాజేందర్ ఎర్రబెల్లి భాస్కర్ కంబాల నరేష్ గొర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహా నాయకురాలి వర్ధంతి సందర్భంగా.. ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారత మాజీ తొలి మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరమ్మ వారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.. వారు మాట్లాడుతూ.. గరీబుల గుండెల్లో చెరగని జ్ఞాపకం ధీరత్వంలో తిరుగులేని సంతకం మన ఇందిరమ్మ .బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శి నిరుపేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ఇందిరమ్మ కు చెందుతుంది. వారు ప్రధానమంత్రిగా ఈ దేశానికి ఎన్నో సేవలు చేశారు భూ పంపిణీ, బ్యాంకులు జాతీయం, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత , అట్టడుగు ప్రజలకు రిజర్వేషన్లు కల్పించారు అన్నిరంగం లో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఒక ప్రణాళికను పెట్టారు . ఈ దేశ ప్రధానమంత్రిగా పరిపాలనలో వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత కల్పించారు మహిళలకు హక్కు కల్పించారు. హరిజన గిరిజన అనగారిన వర్గాలకు దేశ పరిపాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది ఇందిరమ్మ వారు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి. గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించిన ఘనత వారికే చెందుతుంది. ప్రతి గడపగడప నా ఇందిరమ్మ సంక్షేమ పథకాలు గుర్తుండిపోతాయి వారు దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు సేవలు చేసి వారి జీవితాన్ని అంకితం చేశారు. ఎన్ని జన్మలెత్తిన దేశ ప్రజలు వారి రుణం తీర్చుకోలేము అందుకే నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పరిపాలనకు స్ఫూర్తిగా .. మహిళలకు ప్రాధాన్యత కల్పించారు. సంక్షేమ పథకాలు మహిళలకు కేటాయించారు అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు అన్నిరంగంలో రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు హక్కు కల్పించారు ఇది ఇందిరమ్మ సాధించిన ఘనతనే వారి ఆత్మకు శాంతిని చేకూర్చేలా మన ప్రజా పరిపాలన జరుగుతుంది అని అన్నారు. ఇందిరమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ... జై ఇందిరమ్మ అంటూ నినాదాలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి. మాజీ ఎంపీపీ కొత్తగూడ & జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్.జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్.మాజీ ఎంపీపీ కొత్తగూడ కాడబోయిన జంపయ్య మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల నాయకులు, యూత్ నాయకులు గ్రామ కమిటీ నాయకులు తదితరులు ఘన నివాళులర్పించారు

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ప్రణవ్...

– రైతు ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటాం..

– సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్,హుజురాబాద్ ప్రాంతాలలో ఎరియల్ సర్వే..

– ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేశాం..





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31:** మొంథా తుఫాన్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం నాడు కమలాపూర్ మండల పరిధిలోని అంబాల, కమలాపూర్, బత్తివానిపల్లి-కమలాపూర్,ఉప్పల్-దేశరాజ్ పల్లి,కన్నూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను,రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు..కోతకు వచ్చిన సమయంలో ఇలా జరగడం బాధాకరమని,ఇప్పటికే ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించామని, ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధిగా ఉందని అన్నారు.శుక్రవారం రోజున వరంగల్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి,హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాలని కోరామని,పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా మొంథా తుఫాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని అన్నారు.పలువురు రైతులు ప్రణవ్ ను చూడగానే కన్నీరు పెట్టుకోగా అండగా ఉంటామని అధైర్యపడవద్దు అని భరోసాను అందించారు.

అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ప్రణవ్. : తుఫాన్ నష్టంపై అంచనా వేసి యుద్ధ ప్రాతిపదికన తెగిన కల్వర్టులు,రోడ్ లను మరమ్మతు చేపట్టాలని,మిల్లర్లు సకాలంలో వడ్లు కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు ప్రణవ్.దీనికి సంబంధించి అధికారులతో ఆయన ఫోన్ లో సంభాషించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్..

– కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నెరవేరుతున్న పేదింటివారి సొంతింటి కల..

– లబ్ధిదారుల కళ్ళల్లో వెల్లివిరుస్తున్న ఆనందం.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో ఐదుగురికి ఉరిశిక్ష

**సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య**

**నిందితులకు ఉరిశిక్ష ఖరారు!**



చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు చేసింది. సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య జరిగింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోనే ఈ ఘటన జరిగింది. ఈ కేసులో ఐదుగురు నిందితుల ప్రమేయం ఉందని చిత్తూరులోని ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్. శ్రీనివాసరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. నేడు వారికి ఉరిశిక్ష ఖరారు చేశారు. తొలుత ఈ కేసులో 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. కాసరం రమేష్ (ఏ-22) తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా అతడి పేరును తప్పిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్. శ్రీనివాసాచారి (ఏ 21) కేసు విచారణ సాగుతుండగానే మృతి చెందారు. దాంతో మిగిలిన 21 మంది నిందితులుగా ఉన్నారు. వీరిలో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ (ఏ 1), గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్ (ఏ 2), జయప్రకాష్‌రెడ్డి అలియాస్ జయారెడ్డి (ఏ 3), మంజునాథ్ అలియాస్ మంజు (ఏ 4), మునిరత్నం వెంకటేష్ (ఏ 5)లు దోషులుగా తేలారు.

**దంపతుల హత్య జరిగిందిలా :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న కఠారి మోహన్‌కు చింటూ మేనల్లుడు. వారి మధ్య వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మేయర్‌గా ఉన్న అనురాధ, మేనమామ మోహన్‌ను అడ్డు తొలగించుకోవాలని చింటూ నిర్ణయించుకున్నాడు. 2015 నవంబరు 17న చింటూ, మరో నలుగురు బురఖాలు ధరించి తుపాకులు, కత్తులతో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ప్రవేశించారు. కఠారి అనురాధపై చింటూ, మరికొందరు తుపాకులతో కాల్పులు జరపగా ఆమె అక్కడే నేలకొరిగారు. పక్క గదిలో ఉన్న కఠారి మోహన్‌ను కత్తులతో నరికారు. కొన ఊపిరితో ఉన్న మోహన్ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించారు.మేయర్ దంపతులను చంపే క్రమంలో అక్కడే ఉన్న వేలూరి సతీష్ కుమార్ నాయుడినీ చంపేందుకు మంజునాథ్ (ఏ 4) యత్నించడంతో అప్పట్లో హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. ఇందులోనూ నేరం రుజువైంది. హంతకులకు ఆయుధాలు సమకూర్చడం, ఆశ్రయం ఇవ్వడం, ధనసాయం చేశారని మిగిలిన 16 మందిపై పోలీసులు అభియోగం మోపగా విచారణలో రుజువు కాలేదు. దీంతో వారిని నిర్దోషులుగా పేర్కొన్నారు. పదేళ్లకు తీర్పు వచ్చిన ఈ కేసులో ఏకంగా 352 వాయిదాలు పడ్డాయి. 130 మంది సాక్షులను విచారించారు. ఏ3, ఏ4గా ఉన్న జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్ అరెస్టు అయినప్పటి నుంచి జైలులోనే ఉన్నారు. ఉరిశిక్ష ఖరారైన నేపథ్యంలో దోషులకు వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు తరలించనున్నారు."ఈ కేసుకు సంబంధించి, నవంబర్ 17, 2015న ఉదయం అప్పటి మేయర్ అయినటువంటి కఠారి అనురాధ దంపతులను మున్సిపల్? కార్యాలయంలో మారణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ కేసును చిత్తూరు వన్? టౌన్? పోలీసులు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్? దాఖలు చేయడంతో, సాక్ష్యాధారాల ఆధారంగా అయిదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించారు. బాధిత కుటుంబీకులకు 70 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు వెలువరించింది. ఇందులో 50 లక్షలు కఠారి కుటుంబానికి, 20 లక్షలు కంప్లైనెంట్? అయిన సతీష్? కుమార్? నాయుడికి ఇవ్వడం జరుగుతుంది"."గత పది సంవత్సరాల క్రితం మా అత్తమామలను ఎంత కిరాతకంగా చంపారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇన్ని సంవత్సరాలుగా మేము పోరాడిన దానికి న్యాయం జరిగింది అని మేము భావిస్తున్నాము. ఏ1 నుంచి ఏ5 వరకూ ఉరిశిక్ష విధించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా మాకు సపోర్టు చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ మేడమ్?తో పాటు మరికొంత న్యాయవాదులకు, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము".

# మావోయిస్టులను నిర్మూలించడం అసాధ్యం

**చంద్రన్న**

**మావోయిస్టు పార్టీలో నమ్మకద్రోహులు ఉన్నారన్న చంద్రన్న**

**బసవరాజు ఎన్‌కౌంటర్‌పై కోవర్ట్ ఆపరేషన్ అనుమానం**

**అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడినట్లు వెల్లడి**

**45 ఏళ్ల తర్వాత డీజీపీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు**

**ఆపరేషన్ కగార్‌తో పార్టీని పూర్తిగా తుదముట్టించడం సాధ్యం కాదని వ్యాఖ్య**



మావోయిస్టు పార్టీలో కొందరు నమ్మకద్రోహులు ఉన్నారని, బసవరాజు ఎన్‌కౌంటర్ వెనుక కోవర్ట్ ఆపరేషన్ జరిగిందని మాజీ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు పల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో కొనసాగిన ఆయన, ఇటీవల తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టు పార్టీకి నష్టం వాటిల్లినప్పటికీ, పార్టీని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మావోయిస్టులను లేకుండా చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన ఆచరణ సాధ్యం కాదని పేర్కొన్నారు. తాను ఆయుధాలు తీసుకుని మూకుమ్మడిగా లొంగిపోవడాన్ని సమర్థించనని, కేవలం తన అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడానని చంద్రన్న స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడుకాపూర్‌కు చెందిన చంద్రన్న, 1979లో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ)తో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1980లో కిషన్‌జీ అనుచరుడిగా దండకారణ్యంలోకి ప్రవేశించి, 1981లో పీపుల్స్‌వార్‌లో చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2024 నాటికి కేంద్ర కమిటీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించారు.అయితే, దీర్ఘకాలిక మోకాళ్ల వ్యాధితో ఆరోగ్యం క్షీణించడం, భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, పార్టీ నాయకత్వంతో ఏర్పడిన సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాల కారణంగా ఆయన లొంగిపోయినట్లు డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. సుదీర్ఘకాలం పార్టీలో కీలక పాత్ర పోషించిన చంద్రన్న చేసిన ఆరోపణలు తాజాగా కలకలం రేపుతున్నాయి.

# రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**భౌతికంగా హాజరుకావాల్సిందేనని ఆదేశం**

**నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు**

**వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ**

**కోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదన్న ధర్మాసనం**

**కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసహనం**

**పశ్చిమ బెంగాల్, తెలంగాణ సీఎస్‌లకు మాత్రం మినహాయింపు**



వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది.ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే.ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

**డీప్‌ఫేక్ టెక్నాలజీ పెద్ద గొడ్డలిపెట్టు అన్న చిరంజీవి**

**తాను కూడా డీప్‌ఫేక్ బాధితుడినేనని వెల్లడి**

**ఫిర్యాదు చేయగానే తెలంగాణ పోలీసులు వేగంగా స్పందించారని కితాబు**



డీప్‌ఫేక్ టెక్నాలజీ సమాజానికి ఒక పెద్ద గొడ్డలిపెట్టుగా మారుతోందని మెగాస్టార్ చిరంజీవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డానని, కొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలు సృష్టించారని ఆయన వెల్లడించారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా తెలంగాణ పోలీసులు ఈరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌తో కలిసి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, డీప్‌ఫేక్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు."డీప్‌ఫేక్ అనేది చాలా ప్రమాదకరమైనది. నా ఫొటోలను మార్ఫింగ్ చేసిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసును సీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉంది. ప్రజలకు వారు అండగా నిలుస్తున్నారు" అని చిరంజీవి తెలిపారు.పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని, అయితే దానితో పాటు వచ్చే ముప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి. ప్రభుత్వాలు ఈ సమస్యపై దృష్టి సారించి కఠినమైన చట్టాలు రూపొందించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతకుముందు మాట్లాడుతూ, 560 సంస్థానాలను ఏకం చేసి దేశానికి 'వన్ నేషన్' అనే గొప్ప వరాన్ని అందించిన మహనీయుడు సర్దార్ పటేల్ అని చిరంజీవి కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, దార్శనికత అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# అజారుద్దీన్‌పై బీజేపీ విమర్శలు

**కిషన్ రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాల్**

**అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే బీజేపీకి అక్కసు ఎందుకని మండిపాటు**

**ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని నిలదీత**

**భారత జట్టు సారథిగా ఎన్నో విజయాలు సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్**




కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత కిషన్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కి మంత్రి పదవి ఇస్తే బీజేపీ నేతలకు అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని ఆయన కిషన్ రెడ్డిని నిలదీశారు.భారత జట్టు సారథిగా ఆయన ఎన్నో విజయాలను అందించారని అన్నారు. ఎంపీగా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. అలాంటి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడాన్ని బీజేపీ నేతలు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మంత్రి పదవి ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని మూడు నెలల క్రితం తీసుకున్న నిర్ణయమని తెలిపారు. కాగా, తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు.

# శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత

**ఆందోళనలో భక్తులు, 150వ మెట్టు వద్ద కనిపించిన చిరుత**

**భయాందోళనతో కేకలు వేసిన భక్తులు**

**భక్తులను గుంపులుగుంపులుగా పంపిస్తున్న టీటీడీ సిబ్బంది**



తిరుమలలో మరోసారి చిరుత కలకలం రేగింది. శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత కనిపించడంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శ్రీనివాసమంగాపురం నుంచి తిరుమలకు వెళ్లే మార్గంలో చిరుత కనిపించినట్లు భక్తులు తెలిపారు. 150వ మెట్టు వద్ద మెట్ల మార్గం దాటుతున్న చిరుతను చూసి భక్తులు భయాందోళనలతో కేకలు పెట్టారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. చిరుత సంచారం నిజమేనని నిర్ధారించి, భక్తులను హెచ్చరించారు. అటవీ అధికారులు చిరుతను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.భద్రతా చర్యల్లో భాగంగా శ్రీవారి మెట్టు ప్రారంభంలో, 800వ మెట్టు వద్ద భక్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. శ్రీవారి మెట్టు మార్గంలో 100-150 మంది భక్తులను గుంపులుగా పంపిస్తున్నారు. పిల్లలను జాగ్రత్తగా పట్టుకొని నడవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని టీటీడీ సిబ్బంది భక్తులకు సూచించారు.

# కోర్టు ఆదేశాలతో భారతి సిమెంట్స్ మేనేజర్ పై కేసు నమోదు

**భారతి సిమెంట్స్ మేనేజర్ భార్గవ్ రెడ్డిపై చీటింగ్ కేసు**

**భూమి ఇప్పిస్తానని రూ.60 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆరోపణ**

**కడపకు చెందిన బాధితుడు మహబూబ్ ఖాన్ ఫిర్యాదు**




కడప జిల్లాలో జరిగిన ఓ భూ మోసం కేసులో భారతి సిమెంట్స్ మేనేజర్ భార్గవ్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ వ్యక్తికి భూమి ఇప్పిస్తానని నమ్మించి రూ.60 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకుని మోసం చేశారన్న ఆరోపణలపై బాధితుడు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు సీకే దిన్నె పోలీసులు భార్గవ్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళితే, సీకే దిన్నె మండలం మామిళ్లపల్లె రెవెన్యూ గ్రామంలో రూ.10 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.3 కోట్లకే ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు కడపకు చెందిన మహబూబ్ ఖాన్‌ను నమ్మించారు. వారి మాటలు విశ్వసించిన ఆయన, ఒప్పంద పత్రం రాయించుకుని వారికి రూ.60 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించారు. అయితే, డబ్బులు తీసుకున్న తర్వాత వారు భూమిని చూపించకుండా తప్పించుకు తిరగడం మొదలుపెట్టారు.దీంతో అనుమానం వచ్చిన మహబూబ్ ఖాన్ ఆ భూమి గురించి ఆరా తీయగా, అది వేరే వ్యక్తుల పేరు మీద ఉన్నట్లు తేలింది. తాను మోసపోయానని గ్రహించిన ఆయన, న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, నెల రోజుల్లోగా నిందితులపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.బాధితుడు తన ఫిర్యాదులో ఈ భూ వ్యవహారం వెనుక భారతి సిమెంట్స్ కంపెనీ మేనేజర్ భార్గవ్ రెడ్డి కీలక పాత్రధారిగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో ఈ మోసం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో, కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు భార్గవ్ రెడ్డిపై కూడా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!



బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను ధృఢంగా మారుస్తాయి. దీంతో ఆసీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట. కండరాల నొప్పి తగ్గడానికి, బాలింతల్లో పాల వృద్ధికి, పార్శపు నొప్పి, షుగర్, మూత్రకోశ వ్యాధుల చికిత్సలోనూ లక్ష్మణఫలాన్ని ఉపయోగిస్తారట. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం.

### నేరేడు పండ్లు, గింజలు తింటే..

## దెబ్బకు షుగర్ కంట్రోల్!



ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రతి సీజన్‌లో ఆయా కాలాల్లో వచ్చే సీజనల్ పండ్లు మార్కెట్లో దర్శనమిస్తూ ఉంటాయి. అవి ఆయా ప్రత్యేక సీజన్‌లోనే దొరకుతాయి. అంతేగానీ మానకు కావలసినప్పుడు అవి దొరకవు. కాబట్టి ఏడాది పొడవునా దొరకని సీజనల్ పండ్లను ఎక్కువగా తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. అందువల్ల ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబతున్నారు.

### నేరేడు పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

నేరేడు పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తహీనతను తొలగిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!




పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి. ఒక పట్టు చీర నాణ్యత అది నేసిన పట్టు నూలుపై ఆధారపడి ఉంటుంది. అసలైన బెనారస్ చీరలు మల్బెర్రీ సిల్క్ అనే స్వచ్ఛమైన పట్టు నూలుతో చేస్తారు. ఈ నూలు మృదువుగా, మెరిసేలా ఉంటుంది. దీనికి ప్రత్యేక మెరుపు కనిపిస్తుంది. నిజమైన పట్టును గుర్తించడానికి సిల్క్ మార్క్ అనే అధికారిక గుర్తింపు చూసుకోవడం మంచిది. బెనారస్ చీరల ప్రత్యేకత వాటిలోని చక్కటి జరీ డిజైన్. ఇది సాధారణంగా బంగారం లేదా వెండి పూతలు వేసిన దారంపై నేసి ఉంటుంది. నిజమైన జరీ ఉన్న చీరలలో వెండి మీద బంగారు పూత ఉంటుంది. కొన్నిసార్లు రాగి దారంపై పూత వేస్తారు. అయితే తక్కువ ధరల్లో దొరికే చీరలలో నకిలీ జరీ వాడతారు. చీరను వెనుకకు తిప్పి చూడండి. ముందు భాగంలో ఉన్న డిజైన్ అలాగే వెనుకవైపు కనిపిస్తే అది చేతితో నేసిన హ్యాండ్ లూమ్ చీర అవుతుంది.

బెనారస్ చీరలు చాలా ప్రత్యేకమైన చేతితో నేసే పద్ధతితో తయారు చేస్తారు. మెషీన్ పనిలా కాకుండా చేతి పని వల్ల కొద్దిగా తేడా కనిపిస్తుంది. ఇది అసలైనదని చెబుతుంది. ఈ చీరలలో జాలా లేదా జాక్వర్డ్ అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగించి ముఖ్య భాగాల్లో అంచులపై అందమైన డిజైన్లు నేసి ఉంటాయి. స్వచ్ఛమైన పట్టు మెరిసే జరీ వాడటం వల్ల ఈ చీరలు ఇతర పట్టు చీరల కంటే కొంచెం బరువుగా కనిపిస్తాయి. మీ చేతిలో చీరను పట్టుకుని చూసినప్పుడు బరువుగా అనిపిస్తే అది నాణ్యమైన పట్టు చీరే. తక్కువ నాణ్యత ఉన్న చీరలు మృదువుగా, వదులుగా ఉంటాయి. బాగా నేసిన చీరలు నాణ్యతలో మంచి విలువ కలిగి ఉంటాయి. ఒక మంచి పట్టు చీరను తయారు చేయడానికి సమయం, నైపుణ్యం ఖరీదైన పదార్థాలు అవసరం. అందుకే అసలైన పట్టు చీరలకు ధర కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా తక్కువ ధరకు దొరికే చీరలు సాధారణంగా కలిపిన పట్టు లేదా కృత్రిమ నూలుతో తయారై ఉంటాయి. మీరు ఎంచుకునే చీరకు సిల్క్ మార్క్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలి. చాలా నమ్మకమైన షాపుల నుండి మాత్రమే కొనడం ఉత్తమం. నకిలీ చీరల నుంచి దూరంగా ఉండటానికి ఇది మంచి మార్గం. ఈ సూచనలు గుర్తుంచుకుంటే.. మీరు అసలైన, నాణ్యమైన, అందమైన పట్టు చీరను సులభంగా ఎంచుకోగలరు.పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..! పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి.

## 200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?







ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ో%! అమెరికాలో%ో% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.

అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది..

అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.


ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.


ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

## మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..










ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.


గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

## ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?




చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్ల సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.

నాటుకోడిలో ప్రొటీన్లు అధికం
కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు
శరీరం పెరుగుదలకు సాయపడుతుంది
బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక
రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి
ఎముకలు గట్టిగా అవుతాయి
శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది
ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.

# ఒక బ్యాంకు అకౌంట్‌కు నలుగురు నామినీలు- నవంబరు 1 నుంచి అమల్లోకి




క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో పారదర్శకత తెచ్చేందుకు చట్టం సవరణలు చేసిన కేంద్రం- నలుగురు నామినీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని పెట: బ్యాంకు అకౌంట్ల నామినీ అంశంపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఖాతాదారుడికి నామినీగా ఒకరిని మాత్రమే ఎంచుకునే అవకాశం ఉండేది. అయితే నవంబరు నుంచి ఒక బ్యాంకు ఖాతాదారుడు నలుగురు నామినీలను ఎంచుకునే అవకాశం కలగనుంది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ల కోసం బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత తెచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. నామినీలకు సంబంధించి బ్యాంకింగ్ చట్టంలో తెచ్చిన సవరణలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. బ్యాంకింగ్ సవరణ చట్టం 2025ను ఏప్రిల్ 15నే నోటిఫై చేశారు. బ్యాంకింగ్ చట్టాల్లో పారదర్శకత కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం- 1934,బ్యాంకింగ్‌నియంత్రణ చట్టం- 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం- 1955, బ్యాంకింగ్ కంపెనీల (సముపార్జన, బదిలీ అండర్‌టేకింగ్స్) చట్టం- 1970 ఇలా దాదాపు 19 సవరణలు చేసింది కేంద్రం.నలుగురు నామినీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని పెట్టుకోనే అవకాశరవరణల ప్రకారం బ్యాంకు ఖాతాదారుడు నలుగురు నామినీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని పెట్టుకోవచ్చు. డిపాజిటర్లు కూడా తమ ఇష్టాన్ని బట్టి ఇదే పద్ధతిలో నామినీలను ఎంచుకోవచ్చు. డిపాజిటర్లు తన నలుగురు నామినీల్లో ఎవరికి ఎంత వాటా ఇచ్చి క్లెయిమ్ సెటిల్ చేయాలో ముందే పేర్కొనవచ్చు. సెఫ్టీ లాకర్లలో దాచుకునే వస్తువులు, పత్రాలకు సంబంధించి వరుస క్రమంలో ఉన్నసవరించారు.బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడమే నామినీలను మాత్రమే అనుమతిస్తారు. నామినీల్లో ముందు పేర్కొన్న నామినీ చనిపోతేనే తర్వాతి స్థానంలో ఉన్న నామినీకి ఆపరేట్ చేసే అవకాశం దక్కుతుంది. ఈ నిబంధనలు డిపాజిటర్లు తనకు నచ్చినట్లు నామినీలను ఎంచుకునే అవకాశం ఇస్తాయని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. తద్వారా క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ఏకరూపత, పారదర్శకత, సమర్థత ఉంటాయని పేర్కొంది.నామినీ ఫోన్ నంబర్, ఇ-మెయిల్ వివరాలుఅంతకుముందు బ్యాంకు ఖాతాదారులు ఒక్కో ఖాతాకు నలుగురిని నామినీలుగా నియమించుకునే అవకాశం కల్పించే బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సమయంలో నామినేషన్ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఇలా నామినీ వివరాల సేకరణ సమయంలో వారి ఫోన్ నంబర్, ఇ-మెయిల్ వివరాలు కూడా సేకరించాలని ఆర్‌బీఐ సూచించింది. ఇందుకోసం బ్యాంకింగ్ కంపెనీస్ (నామినేషన్) రూల్స్, 2025ను సవరించారు.బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడమే లక్ష్యంఆర్థికరంగంలో ముఖ్యంగా బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఆ దిశగా వివరాలు సేకరించాలని భావిస్తోంది. నామినీ చిరునామా, అకౌంట్ హోల్డర్ వివరాలు మారినా నామినీల వివరాలు సేకరించడం ద్వారా సమాచారం చేరవేయడం సాధ్యమవుతుందని సంబధిత అధికారులు చెప్పారు. తాము తెరిచిన పొదుపు, కరెంట్ ఖాతాలను ఏవో వ్యక్తిగత కారణాల వల్ల కొనసాగించలేకపోవడం, కాలవ్యవధి దాటినా డిపాజిట్లను ఉపసంహరించకపోవడం, ఆ ఖాతాలను మూసివేయకపోవడం, ఖాతాదారులు మరణిస్తే, చట్టబద్ధ వారసులు లేదా నామినీలు ఈ డిపాజిట్లను తీసుకోవడానికి ముందుకురాకపోవడం వల్ల ఇలాంటి 'క్లెయిమ్ చేయని డిపాజిట్ల సమస్య తలెత్తుతోంది. సాధారణంగా పదేళ్లపాటు ఉండే ఈ నగదును బ్యాంకులు ఆర్‌బీఐకి బదిలీ చేయాల్సి ఉంటుంది. దీన్ని తగ్గించే దిశగా ఆర్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# రష్యా నుంచి తగ్గాయ్- అమెరికా నుంచి పెరిగాయ్- చమురు కొనుగోలుకు ఆర్డర్‌లు ఆపేసిన భారత రిఫైనరీలు

రష్యా చమురు కొనుగోలుకు ఆర్డర్‌లు ఆపేసిన భారత రిఫైనరీలు- ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే ధోరణి రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపేయాలంటూ ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లను భారతీయ కంపెనీలు అంగీకరించినట్లు కనిపిస్తోంది. అమెరికాకు సహకారం ఇస్తామన్న సంకేతాలను అందించేందుకు రష్యా నుంచి తగ్గించి అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు విషయంలో రష్యా తీరుపై ఆగ్రహంగా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశ చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. రష్యా నుంచి చమురు దిగుమతులు ఆపేయాలని భారత్, చైనాపై ఒత్తిడి కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం మానేశాయి. తాత్కాలికంగా చమురు కొనుగోలును నిలిపివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే వైఖరిని అనుసరిస్తున్నాయి. స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోళ్లతో ఆ లోటును భర్తీ చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని రిఫైనరీలకు చెందిన కీలక వ్యక్తులు వెల్లడించినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి.రాస్‌నెఫ్ట్, లుకాయిల్, అనుబంధ సంస్థలపై అగ్రరాజ్యం నిషేధంరష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అక్టోబరు 22న అగ్రరాజ్యం నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా పెనాల్టీ ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు1.7మిలియన్ బ్యారల్స్ చమురునుదిగుమతి చేసుకుంది. ఇందులో 1.2 మిలియన్ బ్యారెల్స్ చమురు ఆ రెండు సంస్థల నుంచే వచ్చింది. ఇందులో ఎక్కువ శాతం రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. పశ్చిమాసి యా వైపు భారత కంపెనీల దృష్టిఅమెరికా, ఐరోపా దేశాల నుంచి ఆంక్షలు పెరిగిన కారణంగా ముడిచమురు కొనుగోలు కోసం భారత కంపెనీలు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది.



ఈపరిణామాలపైఇప్పటికే స్పందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్,ఐరోపా దేశాలు ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది.అక్టోబరులో అమెరికా నుంచి చమురు కొనుగోళ్లు గరిష్ఠ స్థాయికిఅమెరికాకు సహకరిస్తామన్న సంకేతాలను అందించేందుకే భారత రిఫైనరీలు ఆ దేశ కంపెనీల నుంచి చమురు కొనుగోలును పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా 2022 తర్వాత ఈ అక్టోబరులో అమెరికా నుంచి చమురు కొనుగోళ్లు గరిష్ఠ స్థాయికి చేరాయి. అమెరికాతో వాణిజ్య అంతరం తగ్గించుకోవాలన్న కేంద్రం వ్యూహం నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం అమెరికా నుంచి వచ్చే చమురు దిగుమతులు రోజుకు 5.4 లక్షల బ్యారెళ్లకు చేరాయని తెలుస్తోంది. ప్రస్తుతం రష్యా నుంచే ఎక్కువగా ముడిచమురు దిగుమతి అవుతుండగా ఇరాక్, సౌదీ అరేబియా రెండు, మూడో స్థానాల్లో ఉన్నాయి.


# వన్నె తగ్గిన బంగారం.. జూలై-సెప్టెంబర్‌లో 16 శాతం పడిపోయిన డిమాండ్



బంగారానికి డిమాండ్ పడిపోయింది. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన ధరల కారణంగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో జూలై-సెప్టెంబర్ మధ్యకాలంలో పుత్తడికి డిమాండ్ 16 శాతం పడిపోయిందని ప్రపంచ స్వర్ణ మండలి తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత త్రైమాసికంలో కేవలం 209.4 టన్నుల పుత్తడికి మాత్రమే డిమాండ్ నెలకొన్నదని తెలిపింది. అధిక ధరలే కారణం: ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడిబంగారానికి డిమాండ్ పడిపోయింది. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన ధరల కారణంగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో జూలై-సెప్టెంబర్ మధ్యకాలంలో పుత్తడికి డిమాండ్ 16 శాతం పడిపోయిందని ప్రపంచ స్వర్ణ మండలి తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత త్రైమాసికంలో కేవలం 209.4 టన్నుల పుత్తడికి మాత్రమే డిమాండ్ నెలకొన్నదని తెలిపింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 248.3 టన్నులకు డిమాండ్ ఉంది. అయినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం భారీగా పెరిగింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,65,380 కోట్లుగా ఉన్న పుత్తడి ఈసారి త్రైమాసికానికిగాను 23 శాతం ఎగబాకి రూ.2,03,240 కోట్లకు చేరుకున్నది.రికార్డుస్థాయికి చేరుకున్న ధరల కారణంగా డిమాండ్ పడిపోయినప్పటికీ, పెట్టుబడులకు మాత్రం ఇదే సురక్షితమైనదిగా మారిపోయిందని పేర్కొంది. ప్రపంచంలో పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్‌లో బంగారం ఆభరణాల డిమాండ్ కూడా 31 శాతం తగ్గి 117.7 టన్నులకుజారుకున్నది.700 టన్నులకుడిమాండ్ప్రస్తుత సంవత్సరంలో భారత్‌లో పసిడి డిమాండ్ 600-700 టన్నుల స్థాయిలో ఉంటుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా తన అంచనాను వెల్లడించింది. గడిచిన తొమ్మిది నెలల్లో భారత్‌లో 462.4 టన్నుల పసిడి విక్రయాలు జరిగాయి. మరోవైపు, మూడో త్రైమాసికంలో అంతర్జాతీయంగా 1,313 టన్నుల బంగారం అమ్మకాలు జరిగాయని తెలిపింది. రికార్డు స్థాయికి చేరుకున్న ధరల కారణంగా పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు ఎగబడి కొనుగోళ్లు చేయడం, పెట్టుబడుల డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తన నివేదికలో వెల్లడించింది.జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం డిమాండ్ తీరుదేశీయంగా 209.4 టన్నులకు డిమాండ్ నెలకొన్నది. క్రితం ఏడాది ఇదే కాలానికి ఉన్న 248.3 టన్నులతో పోలిస్తే 16 శాతం తగ్గింది.విలువ పరంగా చూస్తే మాత్రం ఏడాది ప్రాతిపదికన 23 శాతం ఎగబాకి రూ.2,03,240 కోట్లకు చేరుకున్నది. అంతక్రితం ఏడాది ఇది రూ.1,65,380 కోట్లుగా ఉన్నది.ఆభరణాల డమాండ్ 31 శాతం తగ్గి 117.7 టన్నులకు పరిమితమైంది. 2024లో ఇదే సమయంలో 171.6 టన్నులుగా ఉంది.ఆభరణాల విలువ యథాతంగా నమోదయ్యాయి. కిందటేడాది రూ.1,14,300 కోట్లుగావున్న ఆభరణాల విలువ ఈసారి రూ.1,14,270 కోట్లుగా నమోదైంది.పసిడిపై పెట్టుబడులు 91.6 టన్నులకు చేరుకున్నాయి. కిందటేడాది 76.7 టన్నులగా ఉన్నది.పసిడిపై పెట్టుబడుల విలువ రూ.51,080 కోట్ల నుంచి 74 శాతం వృద్ధితో రూ.88,970 కోట్లకు చేరుకున్నాయి.21.8 టన్నుల గోల్డ్‌ను రిసైక్లింగ్ చేశారు. కిందటేడాది ఇదే సమయంలో చేసిన 23.4 టన్నులతో పోలిస్తే 7 శాతం తగ్గింది.గత మూడు నెలల్లో భారత్ 194.6 టన్నుల గోల్డ్‌ను దిగుమతి చేసుకున్నది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో దిగుమతి చేసుకున్న 308.2 టన్నులతో పోలిస్తే 37 శాతం తగ్గింది.సరాసరి పదిగ్రాముల బంగారం ధర రూ.97,074.90గా ఉన్నది. గతేడాది ఇది రూ.66,614.1గా నమోదైంది(దిగుమతి, జీఎస్టీ మినహాయింపుతో)తగ్గిన పుత్తడి ధరబంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడ్ ప్రకటించడం, అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య చర్చలు కొలిక్కివస్తుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గి రూ.1,23,400కి దిగొచ్చింది. కానీ, వెండి ధరలు భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.3,300 ఎగబాకి రూ.1.55 లక్షలకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 53.26 డాలర్లు ఎగబాకి 3,9983.87 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.దీర్ఘకాలిక విలువ నిల్వగా బంగారం పట్ల దేశీయ వినియోగదారులు వ్యూహాత్మక నిబద్ధతను కలిగివున్నారు. పరిమాణం తగ్గినప్పటికీ కీలకమైన పండుగలు, వివాహాల సీజన్‌తో డిమాండ్ ఆశాజనకంగా ఉండనున్నది. రిటైలర్ల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడం, దీపావళి పండుగ సీజన్‌లో బలమైన అమ్మకాలు కనిపించాయి. పరిమాణం పరంగా తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే భారీగా పెరిగింది.

# మరో 900 మంది ఉద్యోగాలు ఊస్ట్..! లే ఆఫ్స్ ప్రకటించిన పూమా..!

జర్మనీకి చెందిన ప్రముఖ స్పోర్ట్స్ వియర్ బ్రాండ్ పూమా బుధవారం కీలక ప్రకటన చేసింది. వచ్చే ఏడాది చివరి నాటికి 900 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. మార్చిలో ప్రకటించిన ఖర్చులను తగ్గించే కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 500 మంది ఉద్యోగులను తొలగించింది. జర్మనీకి చెందిన ప్రముఖ స్పోర్ట్స్ వియర్ బ్రాండ్ పూమా బుధవారం కీలక ప్రకటన చేసింది. వచ్చే ఏడాది చివరి నాటికి 900 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. మార్చిలో ప్రకటించిన ఖర్చులను తగ్గించే కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 500 మంది ఉద్యోగులను తొలగించింది. కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆర్థర్ హెూయెల్డ్ ఆధ్వర్యంలో కంపెనీ




పనితీరును మెరుగుపరుకునేందుకు ప్రయత్నిస్తుండగా.. తాజాగా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు పేర్కొంది. కంపెనీ ఉత్పత్తులకు డిమాండ్ తగ్గిపోవడం, సుంకాల ప్రభావంతో కంపెనీ లాభాలు తగ్గాయి. మూడో త్రైమాసికంలో కరెన్సీ సర్దుబాటు ప్రాతిపదికన అమ్మకాలు 10.4శాతం తగ్గాయని కంపెనీ చెప్పింది. ఇది కంపెనీ అందించిన పోల్‌లో విశ్లేషకులు అంచనా వేసిన 1.98 బిలియన్ల కంటే కొంచెం తక్కువ.దిలా ఉండగా.. పునర్నిర్మాణంలో అమెజాన్ భారత్‌లో 800 మంది నుంచి వెయ్యి మంది ఉద్యోగులను త తగ్గించుకునేందుకు కృత్రిమ మేధస్సుపై దృష్టి సారించింది. ఈ తొలగింపులు అమెజాన్ ఇండియాలోని ఆర్థిక, మానవ వనరులు, టెక్నాలజీ సహా మల్టిపుల్ విభాగాలను ప్రభావితం చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఉటంకిస్తూ ఈటీ కథనం వెలువరించింది. ఉద్యోగాలు కోల్పో ఉద్యోగులు గ్లోబల్ టీమ్ కింద పని చేసేవారని సమాచారం.

# షేర్లపై డివిడెండ్ అందడం లేదా? వీటిని తిరిగి తెచ్చుకోవడం ఎలా?



పెట్టుబడిదారుల సందేహాలు నివృత్తికి ఈనాడ్? వెబినార్? మీరు స్టాక్ మార్కెట్?లో పెట్టుబడిదారులా? మీ పెట్టుబడులను సురక్షితంగా ఉంచుకోవడం ఎలా అని ఆలోచిస్తున్నారా క్లెయిమ్ చేయని డివిడెండ్లు, షేర్లను మదుపరులు తిరిగి పొందడం సాధ్యమేనా ఇలాంటి అంశాలపై మనలో చాలా మందికి సందేహాలు ఉంటాయి. ఈ క్రమంలోనే వీటిని నివృత్తి చేసేందుకు ఈనాడు ఉచిత వెబినార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అక్టోబరు 26న (ఆదివారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జూమ్ వేదికపై ఈ అవగాహన సదస్సు ఉండనుంది. చాలా ఏళ్ల క్రితం కొన్న షేర్లు మీ దగ్గర ఫిజికల్ రూపంలో ఉన్నాయా షేర్లపై డివిడెండ్ అందడం లేదా ఇప్పుడు ఆ షేర్లను తిరిగి మీ డీమ్యాట్ ఖాతాలోకి ఎలా తీసుకురావాలి ఐఈపీఎఫ్ఏకి వెళ్లిన షేర్ల, డివిడెండ్ పరిస్థితి ఏమిటి వాటిని ఎలా వెనక్కి తెచ్చుకోవాలి ఇలాంటి ఎన్నో సందేహాలను ఐఈపీఎఫ్ఏ, సెబీ ఉన్నతాధికారులు, రిజిస్ట్రార్, డిపాజిటరీ సంస్థల ప్రతినిధులు ఈ వెబినార్‌లో పాల్గొని నివృత్తి చేస్తారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నవారికి ఎన్నో అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఈ వెబినార్ మంచి అవకాశం కల్పిస్తుందని, తప్పక పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.డివిడెండ్ అంటే ఏంటికంపెనీలు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో తమ ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే లాభాలు ఆర్జించిన సంస్థలు డివిడెండ్‌నూ ప్రకటిస్తున్నాయి. అయితే, కంపెనీలు తన లాభాల్లో కొంత భాగాన్ని వాటాదార్లకు చెల్లిస్తాయి. ఈ మొత్తాన్నే డివిడెండ్ అని పిలుస్తారు.

# ట్యాగ్‌లైన్ చెప్పు - డబ్బు గెలుచుకో" ఈపీఎఫ్ ఓ బంపరాఫర్ - నిమిషాల్లో పని పూర్తి!





- ఈపీఎఫ్ఓ ఆన్‌లైన్ పోటీ - గెలిచిన వారికి నగదు బహుమానం - చివరి తేదీ అప్పుడే! లక్షల మంది ఉద్యోగులకు సంబంధించిన భవిష్య నిధిని నిర్వహిస్తోన్న ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌దేశ ప్రజలకు సూపర్ న్యూస్ చెప్పింది. ఓ చిన్న పని చేయడం ద్వారా రూ. 21 వేలు, రూ. 11 వేలు, రూ.5 వేలు పొందే అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం కేవలం పీఎఫ్ ఖాతాదారులే కాదు దేశ ప్రజలు ఎవరైనా అర్హులే. అందుకోసం మీరు చేయాల్సింది ఈపీఎఫ్ఓ కు అద్దిరిపోయే ట్యాగ్‌లైన్ చెప్పడం. అసలు ఈ కాంటెస్ట్ ఏంటి ఎలా అప్లై చేసుకోవాలి తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం.దేశ ప్రజలకు ప్రత్యేకమైన ఆన్‌లైన్ పోటీ నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ ప్రకటించింది. ఈపీఎఫ్ఓ సంస్థ ఆశయాలు, సేవలకు అద్దం పట్టే విధంగా ఓ అర్థవంతమైన ట్యాగ్‌లైన్ సూచించాలని కోరింది. తమ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌కు ఆన్‌లైన్ ట్యాగ్‌లైన్ పెట్టాలనుకున్న సంస్థ.. దీని కోసం ఓ ప్రకటన విడుదల చేసింది. మంచి ట్యాగ్‌లైన్ సూచించిన ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేసి.. వారికి నగదు బహుమతి అందిస్తామని వెల్లడించింది.మొదటి బహుమతి రూ.21వేలు: అర్థవంతమైన, స్పష్టమైన ట్యాగ్‌లైన్ చెప్పిన వారిలో ముగ్గురిని సెలెక్ట్ చేయనున్నట్లు వెల్లడించింది. అందులో మొదటి బహుమతిగా రూ.21వేలు, రెండో బహుమతిగా రూ.11వేలు, మూడో బహుమతిగా రూ.5,100 ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ కాంటెస్ట్‌లో విజేతలుగా నిలిచిన వారికి త్వరలో దిల్లీలో నిర్వహించనున్న ఈపీఎఫ్ఓ వ్యవస్థాపక దినోత్సవానికి హాజరయ్యే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు పేర్కొంది.చివరి తేదీ అప్పుడే: ఈ కాంటెస్ట్‌కు చివరి తేదీని కూడా ఈపీఎఫ్ఓ ప్రకటించింది. అక్టోబర్ 1 ప్రారంభమైన ఈ పోటీ.. కాదు దేశ ప్రజలు ఎవరైనా అర్హులే. అందుకోసం మీరు చేయాల్సింది ఈపీఎఫ్ఓ కు అద్దిరిపోయే ట్యాగ్‌లైన్ చెప్పడం. అసలు ఈ కాంటెస్ట్ ఏంటి ఎలా అప్లై చేసుకోవాలి తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం.దేశ ప్రజలకు ప్రత్యేకమైన ఆన్‌లైన్ పోటీ నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ ప్రకటించింది. ఈపీఎఫ్ఓ సంస్థ ఆశయాలు, సేవలకు అద్దం పట్టే విధంగా ఓ అర్థవంతమైన ట్యాగ్‌లైన్ సూచించాలని కోరింది. తమ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌కు ఆన్‌లైన్ ట్యాగ్‌లైన్ పెట్టాలనుకున్న సంస్థ.. దీని కోసం ఓ ప్రకటన విడుదల చేసింది. మంచి ట్యాగ్‌లైన్ సూచించిన ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేసి.. వారికి నగదు బహుమతి అందిస్తామని అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం వరకు కొనసాగుతుందని వెల్లడించింది. కాబట్టి ఈ పోటీలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరింది.

# ఉచితంగా గూగుల్ ఏఐ ప్రో జియో వినియోగదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఓ బంపర్ ఆఫర్

ఇచ్చింది. గూగుల్ భాగస్వామ్యంతో తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) సంస్థ రిలయన్స్ ఇంటెలిజెన్స్..




ఎంపికచేసిన జియో కస్టమర్లకు ఏడాదిన్నర (18 నెలలు)పాటు గూగుల్ ఏఐ ప్రో ఉచిత వినియోగానికి అనుమతినిస్తుందని ఆర్ఐఎల్ గురువారం ప్రకటించింది. జియో వినియోగదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఓ బంపర్ ఆఫర్ ఇచ్చింది. గూగుల్ భాగస్వామ్యంతో తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) సంస్థ రిలయన్స్ ఇంటెలిజెన్స్.. ఎంపికచేసిన జియో కస్టమర్లకు ఏడాదిన్నర (18 నెలలు)పాటు గూగుల్ ఏఐ ప్రో ఉచిత వినియోగానికి అనుమతినిస్తుందని ఆర్ఐఎల్ గురువారం ప్రకటించింది. అయితే రూ.35,100 విలువైన ఈ ఆఫర్.. తొలుత జియో 5జీ యూజర్లకే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నది. ఇక ఈ రిలయన్స్-గూగుల్ ఆఫర్‌లో కస్టమర్లకు జెమిని యాప్‌లో గూగుల్ జెమిని 2.5 ప్రో మాడల్‌కు హైయర్ యాక్సెస్ కూడా ఉంటుంది.అలాగే నానో బనానా, వియో 3.1 మాడల్స్‌తో అద్భుతమైన ఫొటోలు, వీడియోలు తీసుకోవచ్చు. అధ్యయనం-పరిశోధనల కోసం నోట్‌బుక్ ఎల్ఎంను వాడుకోవచ్చు. 2టీబీ క్లౌడ్ స్టోరేజీ తదితర సౌలభ్యాలు కూడా ఉంటాయని ఓ ప్రకటనలో ఆర్ఐఎల్ స్పష్టం చేసింది. కాగా, ఓపెన్‌ఏఐ భారత్‌లోని వినియోగదారులకు ఏడాదిపాటు ఉచితంగా 'చాట్‌జీపీటీ గో' సేవలను ఆఫర్ చేసింది. నవంబర్ 4 నుంచి ఈ పరిమిత వ్యవధి ప్రమోషనల్ ఆఫర్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రిలయన్స్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ప్రస్తుతం ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ గో సేవలు పొందాలంటే నెలకు రూ.399 చెల్లించాల్సి ఉంటుంది.




## అనుకున్నదొక్కటి, అయినదొక్కటి.. దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయంటూ శిరీష్ పోస్ట్


టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో ఒకరైన అల్లు శిరీష్ కొత్త అడుగు వేయబోతున్నారు. ఆయన తన ప్రియురాలు నైనికాతో నిశ్చితార్థం చేసుకోబోతున్నట్టు ఇటీవల ప్రకటించడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. అయితే, ఈ వేడుకకు వాతావరణం ఆటంకం కలిగించింది. దీంతో అల్లు శిరీష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ షేర్ చేస్తూ .."చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్" అని రాశారు. వర్షంలో డెకరేషన్ వర్క్ జరుగుతున్న ఫోటోను షేర్ చేయడంతో ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అక్టోబర్ 31న హైదరాబాద్‌లోని తమ సొంతింట్లోనే నిశ్చితార్థం ప్లాన్ చేశారు.. మొదట అవుట్‌డోర్‌లో, గ్రాండ్‌గా డెకరేషన్ చేసి, వెన్నెల వెలుతురులో స్టేజ్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ ప్రభావంతో నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆ ఏర్పాట్లు తాత్కాలికంగా నిలిచిపోయాయి. వాతావరణం మెరుగుపడితే ఔట్‌డోర్‌లోనే వేడుక నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, వర్షం కొనసాగితే సింపుల్‌గా ఇంట్లోనే కుటుంబ సభ్యుల మధ్య నిశ్చితార్థం జరగనుందని సమాచారం. ఈ వేడుకకు కేవలం అల్లు అర్జున్, స్నేహా రెడ్డి కుటుంబం, అలాగే నైనికా కుటుంబ సభ్యులు మాత్రమే హాజరుకానున్నారు. అల్లు శిరీష్ ఇటీవల నైనికా పేరును ప్రకటించినా, ఆమె ఫేస్‌ను రివీల్ చేయలేదు. అయితే దీపావళి సందర్భంగా జరిగిన కుటుంబ వేడుక ఫోటోల్లో అల్లు అర్జున్ భార్య స్నేహా అనుకోకుండా నైనికా ఫేస్ రివీల్ చేయడంతో సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకొని స్నేహా రెడ్డి ఆ తర్వాత ఫొటో డిలీట్ చేసినప్పటికీ అప్పటికే కొందరు స్క్రీన్ షాట్ తీసి నెట్టింట వైరల్ చేశారు. జంట మూడముచ్చటగా ఉందని చాలా మంది కామెంట్స్ చేశారు.

## నన్ను చూసి నేనే గర్వపడుతున్నా..



ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి అతి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న వారిలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. ప్రజెంట్ ఈ బ్యూటీ లేడీ ఓరియెంటెండ్ చిత్రాలతో పాటు పలు క్రేజీయెస్ట్ ప్రాజెక్టులు ఒప్పుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.ఈ క్రమంలోనే తాజాగా వచ్చిన 'బైసన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇందులో అనుపమ పాత్ర తక్కువగానే ఉన్నప్పటికీ సినిమా హిట్‌లో కీలకంగా మారింది. దీంతో అనుపమపై ప్రశంసలు కురిపిస్తున్నారు ప్రేక్షకులు. ఇందులో భాగంగానే తాజాగా సినిమా సక్సెస్ ఈవెంట్‌లో పాల్గొని కెరీర్ స్టార్టింగ్‌లో ఎదుర్కొన్న విమర్శల గురించి చెప్పుకొచ్చింది. 'నా సినిమా కెరీర్ స్టార్టింగ్‌లో ఎన్నో ట్రోల్స్ ఎదురుకొన్నాను. ముఖ్యంగా నా మొదటి చిత్రం 'ప్రేమమ్' తర్వాత నాపై వచ్చిన నెగిటివిటీకి చాలా భయపడ్డాను.

# మాస్ నిర్ణయానికి థాంక్స్ చెప్పాలి




ఈ మధ్య బడ్జెట్ తో సంబంధం లేకుండా అవకాశం ఉంటే చాలు టికెట్ రేట్లు పెంచుకోవడాన్ని నిర్మాతలు బాగా వాడుకుంటున్నారు. అయితే దీనివల్ల లాభం కన్నా నష్టాలు పొందిన వాళ్లే ఎక్కువ. ధరలు అధికంగా ఉన్న కారణంగా యావరేజ్ లు ఫ్లాప్ కావడం, ఫ్లాపులకు డిజాస్టర్ ముద్ర పడటం పరిపాటిగా మారింది. మిరాయ్ కు ఎలాంటి పెంపు లేకుండా రెగ్యులర్ ప్రైసింగ్ పెట్టినా సరే నూటా యాభై కోట్ల గ్రాస్ దాటేసి వావ్ అనిపించింది. కేవలం రేట్ల కారణంగా హిట్ 3 ది థర్డ్ కేస్, తండేల్ లాంటివి తమ పూర్తి పొటెన్షియాలిటీని వాడుకోలేకపోయాయి. ఇక మాస్ జాతరకు కూడా ఇలాగే చేస్తారేమో అనుకున్నారందరూ. కానీ సితార ఎంటర్ టైన్మెంట్స్ పెంపుకు వెళ్ళలేదు. హైదరాబాద్ లో ఎలాగూ అనుమతిలో ఉన్న గరిష్ట ధర సరిపోతుంది కాబట్టి ఇబ్బంది లేదు. మల్టీప్లెక్సులు 295 రూపాయల దాకా పెట్టుకోవచ్చు. ఎటొచ్చి ఏపీలో ఇది 177 రూపాయలే ఉండటం వల్ల ప్రతిసారి పెంపు కొరక తప్పడం లేదు. కానీ మాస్ జాతరకు అలాంటి రిస్క్ చేయలేదు. విజయవాడ తదితర నగరాల్లో ఓపెన్ చేసిన ప్రీమియర్ షోల బుకింగ్స్ చూస్తే మాములు రేట్లే ఉన్నాయి. అంటే మల్టీప్లెక్స్ లో తెలంగాణలో కంటే వంద తక్కువ ధరలో సినిమా చూసే అవకాశం దక్కడమే కాదు సింగల్ స్క్రీన్‌లో 105 రూపాయల బాల్కనీతో ఎక్కువ శాతం చూసే ఛాన్స్ దక్కింది. నిజానికి మాస్ జాతరకు బడ్జెట్ తక్కువేం కాలేదు. యాక్షన్ బ్యాక్ డ్రాప్ కాబట్టి గట్టిగా ఖర్చు పెట్టారు. యాక్షన్ ఎపిసోడ్లు, క్యాస్టింగ్ కోసం పెద్ద ఎత్తున వ్యయం చేశారు. పైగా క్యాస్టింగ్ కోసం కూడా జేబు తడిసె రేంజ్ లో పారితోషికాలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇవన్నీ చూసుకుంటే పెంపు ఈజీగా అడిగి ఉండొచ్చు. కానీ నిర్మాత నాగవంశీ అటువైపు మొగ్గు చూపించలేదు. డిస్ట్రిబ్యూషన్ చేసిన డబ్బింగ్ మూవీ వార్ 2కి తీసుకున్న హైక్స్ ని మాస్ జాతరకు వద్దనుకున్నారు. అంటే ఎక్కువ శాతం ఆడియన్స్ కి రీచ్ అవ్వాలనే ఉద్దేశంతోనే. ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు రవితేజ ఫ్యాన్స్ థాంక్స్ చెప్పడం ఎంతైనా సబబే.

# పా.రంజిత్ కొత్త ప్రయత్నం.. కీలక పాత్రలో అక్కినేని కోడలు



కోలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ పా. రంజిత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సామాజిక అంశాలు, దళితుల పోరాటాలు, అణగారిన వర్గాల అన్యాయాలను బలమైన కథలుగా మలచడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అంబేద్కర్ భావజాలాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లో చైతన్యం రగిలించే చిత్రాలను తెరకెక్కిస్తూ వస్తున్న ఈ దర్శకుడు, ఇప్పుడు కొత్త ప్రాజెక్ట్‌తో మళ్లీ వార్తల్లో నిలిచారు. తాజా సమాచారం ప్రకారం, పా. రంజిత్ దర్శకత్వంలో అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ నటించబోతున్నారట. గతేడాది విక్రమ్‌తో 'తంగలాన్' అనే సినిమా తెరకెక్కించిన రంజిత్, ఇప్పుడు కాస్త గ్యాప్ తీసుకుని తన తదుపరి సినిమాపై ఫోకస్ చేస్తున్నారు. ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ సినిమా సైన్స్ ఫిక్షన్ పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుందని టాక్ వినిపిస్తోంది. సినిమాకు తాత్కాలికంగా 'వెట్టువం' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సమ్మర్ రిలీజ్ లక్ష్యంగా షూటింగ్ చేస్తున్నారు. ఇటీవలే సినిమా యూనిట్, ప్రధాన తారాగణంతో కలిసి ఓ భారీ వరద సీక్వెన్స్ చిత్రీకరించినట్లు తమిళ వర్గాలు వెల్లడించాయి. ఇందులో 'అట్టకత్తి' ఫేమ్ దినేష్ హీరోగా నటిస్తుండగా, ఆయనకు జోడీగా శోభిత ధూళిపాళ కనిపించనుందని సమాచారం. నాగ చైతన్యను గత సంవత్సరం డిసెంబర్‌లో వివాహం చేసుకున్న తర్వాత శోభిత ఇప్పటివరకు కొత్త ప్రాజెక్ట్ ఏదీ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఆమె అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ వెబ్ సిరీస్ చేస్తోందని, అలాగే ఒక సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నారని తెలిసింది. మరోవైపు, ఈ సినిమాలో ఆర్య నెగటివ్ రోల్ చేస్తున్నారని తమిళ మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. పా. రంజిత్ దర్శకత్వంలో ఆర్య ఇంతకుముందు నటించిన 'సార్పట్టా పరంబరై' ఓటీటీలో ఘనవిజయం సాధించింది. దానికి సీక్వెల్‌గా 'సార్పట్టా 2' చేయాలని భావిస్తున్నా, అంతకంటే ముందుగా రంజిత్ కొత్త ప్రాజెక్ట్ 'వెట్టువం' లో ఆర్యకు విలన్ రోల్ ఇచ్చారని టాక్. పా. రంజిత్-శోభిత ధూళిపాళ-ఆర్య కాంబినేషన్‌లో వస్తోన్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఇందులో నిజమెంత అనేది తెలుసుకోవాలంటే, అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.



## యష్ 'టాక్సిక్' వచ్చేది అప్పుడే.. రూమర్స్‌పై చిత్రబృందం క్లారిటీ.!

యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీన్‌ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19 2026లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332